

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 26-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 80 రూ॥ 6.00












# మాట ఇస్తున్నాను..మర్చిపోను

## కడుపులో పెట్టుకుంటాం..కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటాం!

- రాష్ట్రాన్ని బాగు చేయాలన్న లక్ష్యంలో కార్యకర్తలను అలక్ష్యం చేశాం.
- ఇకపై గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం.
- పొరపాటు జరిగింది.. మనసులో పెట్టుకోకండి.
- మన పార్టీని గెలిపించుకుందాం.
- బీఆర్ఎస్ ను తిరిగి తిరుగులేని శక్తిగా మార్చుకుందాం.
- ఎదురులేని రాజకీయం చేసి, అధికారంలోకి వద్దాం.
- కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం జరగదు.
- కార్యకర్తల కష్టం వృధాగా పోదు.




- కష్టపడే కార్యకర్తలకు పదవుల్లో ఆలస్యం జరగదు.
- కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ సాగుతుంది.
- నాయకులు, కార్యకర్తల మధ్య గ్యాప్ రాకుండా చూసుకోవాలి.
- గ్రూపుల పేరుతో రాజకీయం చేయొద్దు.
- ఆధిపత్య రాజకీయానికి తావు లేకుండా చూసుకోవాలి.
- స్థాయిని బట్టి అవకాశం అందరికీ వస్తుంది.
- గతంలో జరిగిన పొరపాటు ఏమరపాటుగా కూడా జరగదు.
- అందరికీ న్యాయం చేయడం జరుగుతుంది.
- ప్రాధాన్యతలో కూడా నిర్లక్ష్యం జరగదు.

## కార్యకర్తల విలువ తెలిసొచ్చింది.. మన్నించండి!

## బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ విజ్ఞప్తి.

- పార్టీ గెలిస్తేనే భవిష్యత్తు.. గెలిపించుకుంటేనే పదవులు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

మాట ఇస్తున్నాను..మర్చిపోను. కార్యకర్తల కష్టం వృథాగా పోనివ్వను. కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తాను. ఈ మాటలు అన్నది ఎవరో కాదు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంటు కల్వకుంట్ల తారకరామారావు. ఈ విషయం నేటిధాత్రి మొదటి నుంచి చెబుతూనే వుంది. అనేక సార్లు నేటిదాత్రి కార్యకర్తల మనోభావాలు ఆవిష్కరించింది. కార్యకర్తలు నిరాశలోవున్నారు. నిస్తేజంలోవున్నారు. ఇబ్బందులు పడుతున్నారు. పార్టీకోసం పనిచేస్తున్నా, పలితం లేకుండాపోతుందన్న బాదలో వున్నారు. పార్టీ పట్టించుకోవడం లేదు. పదువులు రావడం లేదు. గుర్తుంపు కూడా పెద్దగా లేదు. తమను అగ్ర నాయకులు దగ్గరకు రానివ్వడం లేదు. మా కోసం సమయం ఇవ్వడం లేదు. మాతో కనీసం పోటో దిగేందుకు కూడా నాయకులు రావడం లేదు. తమను రానివ్వడం లేదు. ఇది గతంలో బిఆర్ఎస్ కార్యకర్తలు చెందిన ఆవేదనకు నిదర్శనాలు. అందుకే నేటిధాత్రి అనేక సార్లు అనేక రూపాల్లో కార్యకర్తల మనోభావాలను గురించి వార్తలు రాసింది. ఇప్పటికైనా పార్టీ అదిష్టానం కార్యకర్తల విలువ తెలుసుకున్నది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం. ఎందుకంటే సహజంగా ఏ పార్టీ అయినా సరే అదికారంలో వున్నప్పుడు కార్యకర్తలకు సమయం ఇవ్వరు? ప్రతిపక్షంలోవున్నప్పుడు కార్యకర్తలు కావాలంటారు. కష్టపడాలంటారు. పార్టీ కోసం పనిచేయాలంటారు. కాని అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను కూరల్లో కరివేపాకుల్లా తీసిపారేస్తారు? అనే అపవాదు అన్ని రాజకీయ పార్టీలకు వుంది. అయితే ఇది జాతీయ పార్టీలకు కొంత మినహాయింపు వుంటుంది. ప్రాంతీయ పార్టీలలోనే ఈ బాద వుంటుంది. జాతీయ పార్టీలలో నాయకులు, కార్యకర్తలు అంతో ఇంతో కలిసి పనిచేస్తారు. పదవులు అందిస్తారు. రాష్ట్ర స్ధాయిలో జాతీయ పార్టీలకు చెందిన నాయకులకు కనీసం పార్టీ పదవులైనా ఇస్తారు. ఎప్పటికప్పుడు పార్టీ పదవులైనా పంచుతుంటారు. దాంతో తమకు గుర్తింపు దక్కిందనే ఆనందంలో వుంటారు. పార్టీకోసం పని చేస్తుంటారు. ఒకరికొకరితో విభేదాలు లేకుండా సమాన స్ధాయిలో రాజకీయాలు చేస్తుంటారు. ఎన్నికల సమయానికి అందరూ సమర్ధవంతమైన నాయకులే తయారౌతారు. ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ కలిసి కట్టుగా పనిచేస్తారు. అదే ప్రాంతీయ పార్టీలలో నాయకులు తక్కువగా వుంటారు. కార్యకర్తలు ఎక్కువగా వుంటారు. దాంతో కార్యకర్తలకు గుర్తింపు, పదువలు దక్కకపోతుంటాయి. అదే జాతీయ పార్టీలో రాష్ట్ర స్ధాయిలో అనేక మంది వైస్ ప్రెసిడెంట్లు వుంటారు. జనరల్ సెక్రెటరీలుంటారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీలుంటారు. ఇలా అనేక రకాల పదవులు సృష్టించి ఇస్తుంటారు. ఆశావహులకు న్యాయం చేస్తుంటారు. ప్రాంతీయ పార్టీలలో కూడా అలాంటి పదవుల కల్పన జరగాలి. పార్టీలో పనిచేస్తున్నారంటే ఏదో ఒక పార్టీ పదవి వుంటే, క్రియాశీలకంగా పనిచేసేందుకు ఆసక్తి చూపిస్తారు. సమాజంలో తమకు గౌరవం దక్కిందన్న ఆనందంతో వుంటారు. తాను ఫలానా అని చెప్పుకోవడానికి గర్వరపడతారు. పార్టీ పదవులు ఎంత ఎక్కువ ఇస్తే, అంతంగా పార్టీకి కార్యకర్తలు పెరుగుతారు. పది మంది నాయకులకు పదవులు ఇస్తే, వంద మంది కార్యకర్తలు వారితో కనిపిస్తారు. అదే ఒక్కరికో, ఇద్దరికో పదవులు ఇస్తే, పట్టు మని పది మంది కూడా కనిపించరు. దాంతో పార్టీ బలోపేతం కావడం కూడా చాలా కష్టం. బిఆర్ఎస్‌కు తెలంగాణలో సుమారు 60 లక్షల మంది కార్యకర్తలు వున్నారనని లెక్కలు చెబుతున్నాయి. అందులో 50లక్షల మంది కుటుంబ సభ్యులు ఓట్లేసినా బిఆర్ఎస్ సునాయసంగా గెలుస్తుంది. వారికి తోడు ప్రజలు కూడా ఓట్లేస్తే చాలు. బిఆర్ఎస్ బంపర్ మెజార్టీతో గెలవాలి. కాని గత ఎన్నికల్లో ఓడిపోయింది. కారణం నాయకులకు పదవులు లేకపోవడం. కార్యకర్తలకు పెద్దగా గుర్తింపు రాకపోవడం. పదేళ్ల ప్రభుత్వంలో వున్నా, పూర్తి స్ధాయిలో నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడం జరిగింది. ఉద్యమ కారులుగా, తెలంగాణ కోసం కొట్లాడి, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులుగా పార్టీని గెలిపించిన వారిలో చాలా మందికి పదవులు రాలేదు. కనీసం పార్టీ పదవులు కూడ రాలేదు. ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు లిమిటెడ్‌గా వుంటాయి. కాని పార్టీలో పదవులు ఎన్నైనా ఇవ్వొచ్చు. జిల్లా అధ్యక్ష పదవి ఒక్కరికి ఇచ్చినా, ఉపాధ్యక్షపదవులు పదుల్లో ఇవ్వొచ్చు. జిల్లా జనరల్ సెక్రెటరీలు కూడా పదుల సంఖ్యంలో ఇవ్వొచ్చు. జిల్లా కమిటీ సభ్యులగా వందల్లో పదవులు ఇవ్వొచ్చు. కాని అది జరగలేదు. పార్టీ నిర్మాణం పూర్ది స్ధాయిలో జరగలేదు. ఈ విషయాన్ని అప్పట్లోనే పదే పదే నేటిధాత్రి చెప్పింది. కాని వినిపించుకోలేదు. సరే ..ఇప్పటికైనా సరే..కేటిఆర్ చేసిన ప్రకటన నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందని చెప్పడంలో సందేహం లేదు. త్వరలోనే పార్టీ పదవుల పంపకాలు చేస్తే, నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పనిచేస్తారు. ముందు ఆ పని చేయండి. రాష్ట్ర స్ధాయి నుంచి గ్రామ స్ధాయి దాకా, పట్టణాల్లో బూత్ స్ధాయి దాకా పదవులు పంపకాలు ఆలస్యం చేయకుండా పంచేయండి. అప్పుడు కేటిఆర్ పాదయాత్ర మొదలు పెడితే, ఆ యాత్ర ప్రభంజనంలా సాగుతుంది. నాయకులు, కార్యకర్తలు ఎంతో బాధ్యతతో పనిచేస్తారు. పార్టీ అదికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవులు అందకపోయినా, పార్టీ పదవులు వుంటాయన్న నమ్మకంతో పనిచేస్తారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా గుర్తించినందుకు కార్యకర్తలు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పైగా కేటిఆర్ తప్పు తెలుసుకున్నామని చెప్పడంతో కార్యకర్తల్లో కొండంత ధైర్యం నిండింది. ఇకపై కార్యకర్తలందరినీ కండుపులో పెట్టుకొని చూసుకుంటామని కేటిఆర్ చెప్పారు. అంతే కాదు కార్యకర్తలను కళ్లల్లో పెట్టుకొని కాపాడుకుంటామన్నారు. ఈ ప్రకటన కాస్తా ఆలస్యమైనా సరే, బిఆర్ఎస్‌లో ఉరకలెత్తే ఉత్సాహం నింపినట్లైంది. పార్టీ పదవులు విషయంలో ఆశావహులు వేలల్లో వున్నారు. జిల్లాల వారిగా ఆ పదవులను పంచితే, అసంతృప్తి లేకుండా చూసుకంటే చాలు. పదవులు ఆశించిన వారందరికీ పదవులు పంపకాలు చేపడితే చాలు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఎదురుండదు. తిరుగులేని విజయాన్ని గులాబీ పువ్వుల్లో పెట్టి కార్యకర్తలే పార్టీకి విజయాన్ని అందిస్తారు. గత పదిసంవత్సరాల కాలంలో తెలంగాణ బాగు కోసం పనిచేయడం జరిగింది. అరవై ఏళ్ల తెలంగాణ గోస తీర్చాలన్న సంకల్పంతో పనిచేయాల్సి వచ్చింది. తొంబైశాతం అభివృద్ది పనులు పూర్తి చేయడం జరిగింది. తెలంగాణకు నీళ్లివడం జరిగింది. కరంటు తేవడం జరిగింది. రైతులను ఆదుకోవడం జరిగింది. రైతు బందుతో పెట్టుబడి సాయం అందించడం జరిగింది. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం జరిగింది. ఆ పంట నష్టం జరిగితే పరిహారం కూడా పెద్దఎత్తున అందించడం జరిగింది. రైతు భీమా కూడా అందించడం జరిగింది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు కొంత భారం తగ్గించినట్లైంది. పెళ్లికి పెద్దన్నగా కేసిఆర్ లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. అన్ని కులాలు, మతాలకు కూడా కల్యాణలక్ష్మి ఇవ్వడం జరిగింది. ఇందులో ఎంతో కొంత కార్యకర్తలకు కూడా మేలు జరిగింది. కాని పదవుల్లో మాత్రం అన్యాయం జరిగింది. ప్రతి ఊరికి మంచినీళ్లు ఇవ్వడం జరిగింది. ప్రతి కార్యకర్తకు ఉపయోగమైంది. ప్రతి విద్యార్ధికి ఫీజు రీఎంబర్స్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. అందులో కూడా నాయకులు, కార్యకర్తలకు కూడా మేలు జరిగింది. ప్రజలతోపాటు మాత్రమే నాయకులు, కార్యకర్తలకు కొంత మేలు జరిగింది. కాని పార్టీ గెలుపుకోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ఏం మిగిలింది? అనే ప్రశ్న మాత్రం వుంది. ఇక భవిష్యత్తులో ఆ ప్రశ్న ఉత్పన్నం కావొద్దు. కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో బాగమైనా, పార్టీ గెలుపుకోసం పనిచేసే బాధ్యులకు ప్రత్యేకంగా కొన్ని అవకాశాలు రావాలి. వాళ్లు కూడా ఆర్ధికంగా ఎదగాలి. నాయకులు, కార్యకర్తలు ఆర్ధికంగా బలపడితేనే, పార్టీ నుంచి ఒక్క రూపాయి ఆశించకుండా పనిచేస్తారు. పార్టీకోసం వారి సొంత నిధులను కూడా ఖర్చు చేసి, పార్టీని కాపాడుకుంటారు. ఈ విషయం ఇంత కాలానికైనా పార్టీ గుర్తించడం ఎంతో మంచిదైంది. కాకపోతే మర్చిపోవద్దు..మాట తప్పొద్దు!!





"నేటిధాత్రి" 22వ వసంతోత్సవ తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....






22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక





శుక్రవారం 26-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 80 రూ॥ 6.00


# అయోమయం, గందరగోళం మధ్య

# సర్ ప్రక్రియ మొదలు




## 2002 రికార్డులు వెతకడంలో గందరగోళం

- అద్దెఇళ్లలో వుంటూ ఇల్లు మారిన వారి పరిస్థితి అయోమయం
- వెయ్యిమంది ఓటర్లను కవర్ చేయాల్సి రావడంతో బీఎల్ఓకు పనిభారం
- గ్రామీణ ప్రాంతాల్లో సిబ్బంది కొరత
- ఈసీఐ సాఫ్ట్‌వేర్‌లో లోపాలు మరో సమస్య
- స్ప్లిట్ ఓట్లతో కొన్ని కుటుంబాల్లో గందరగోళం
- ఏపీనుంచి వచ్చిన వారిలో ఓట్లు కోల్పోతామన్న భయం
- రాజకీయ పార్టీల పరస్పర విమర్శలు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- 24 సంవత్సరాల క్రితం రికార్డుల వెరిఫికేషన్‌లో ఇబ్బందులు
- అవసరమైన రికార్డులు లేక వోటర్ల ఇబ్బందులు
- నిజమైన ఓటర్లు నష్టపోయే ప్రమాదం

హైదరాబాద్, నేటిధాత్రి: గురువారం నుంచి తెలంగాణలో సర్ ప్రక్రియ అనేక సమస్యలు, అనుమానాలు, ఇబ్బందుల మధ్య మొదలైంది. ఈ ప్రక్రియ ఇప్పుడు బీఎల్ ఓలకు, ఓటర్లకు పెద్ద సమస్యగా మారింది. ముఖ్యంగా 2002 ఓటర్ల జాబితాలో, ఓటర్ల పేర్లను వెతకడం పెద్ద సమస్యగా మారింది. నాటి సర్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఎంతోమంది ఇళ్లు మారడం, ఊళ్లు మారడం వంటివి జరగడంతో వారి వద్ద పాత వోటర్ కార్డుల వివరాలు వుండటం లేదు. పోర్టల్‌లో వెతికితే దొరకకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఇక బీఎల్‌ఓల పరిస్థితి మరీ దారుణం. ఒక్కో బీఎల్ఓ వెయ్యి ఓటర్లను కవర్ చేయాల్సి రావడంతో పనిభారం పెరిగింది. కొన్ని సందర్భాల్లో ఒకే ఇంటిలోని కుటుంబ సభ్యుల ఓట్లు స్ప్లిట్ అయి ఇద్దరు బీఎల్‌ఓల జాబితాలో వుండటం మరో సమస్య! ఓటర్లకు వీటిపై సరైన అవగాహన లేకపోవడంతో, తమ ఓట్లు ఎక్కడ కోల్పోతామోనన్న భయాందోళనకు గురవుతున్నారు. పోర్టల్ సాఫ్ట్‌వేర్ సక్రమంగా లేకపోవడం మరో సమస్యగా మారింది.

తెలంగాణలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా దాదాపు 89.88 లక్షల ఓటర్ రికార్డులలో లోపాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. జూన్ 25 నుండి క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో, ఓటర్లు మరియు అధికారులకు ఎదురవుతున్న మరికొన్ని క్లిష్టమైన సమస్యలు ఈవిధంగా వున్నాయి. ప్రస్తుత ఓటర్ రికార్డులను 2002 నాటి ఓటర్ల జాబితాతో లింక్ చేయడం ఈ సర్ ప్రక్రియలో అతిపెద్ద సవాలు. చాలా మంది ఓటర్లకు లేదా వారి తల్లిదండ్రులకు 2002లో తాము ఏ నియోజకవర్గం లేదా ఏ బూత్ పరిధిలో ఉన్నామో గుర్తులేకపోవడం వల్ల ఆన్లైన్లో వెతకడం కష్టంగా మారింది. 2002 నాటి జాబితాలోని పేర్ల స్పెల్లింగ్లకు, ప్రస్తుత గుర్తింపు కార్డులలోని స్పెల్లింగ్లకు అస్సలు పొంతన లేకపోవడం వల్ల ఓటర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పాత అడ్రస్‌లో ఓటరు అందుబాటులో లేక పోతే, బీఎల్ ఓలు వారిని మారిపోయారు కింద నమోదు చేస్తున్నారు, దీనివల్ల డ్రాఫ్ట్ రోల్ నుండి వారి పేర్లు తొలగించబడే ప్రమాదం ఉంది. దశాబ్దాలుగా అద్దె ఇళ్లలో ఉంటూ పలుమార్లు మారిన పేద, మధ్యతరగతి ప్రజలు తమ ప్రస్తుత నివాసానికి సంబంధించి సరైన పత్రాలు లేదా పాత పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించలేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న తప్పుల వల్ల ఎక్కడ తమ ఓటు హక్కు రద్దవుతుందోనని ఓటర్లు భయపడుతుండటంతో, రాజకీయ పార్టీలు కూడా నిజమైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో ముందస్తు తనిఖీల్లో దాదాపు 40% పైగా ఓటర్ల డేటా స్క్రూటినీలో పడటం వల్ల , లక్షలాది మందికి వెరిఫికేషన్ నోటీసులు వచ్చే అవకాశం ఉంది. ఇది ప్రజలలో ఒక రకమైన గందరగోళాన్ని సృష్టిస్తోంది. , లక్షలాది మందికి వెరిఫికేషన్ నోటీసులు వచ్చే అవకాశం ఉంది. ఇది ప్రజలలో ఒక రకమైన గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఇలాంటి సమస్యలు ఉన్న వారు అధికారిక ఈసీఐ ఓటర్ పోర్టల్ ద్వారా లేదా పారం-6 (కొత్త అడ్రస్ నమోదుకు) లేదా ఫారం-8 (చిరునామా మార్పులు, తప్పుల సవరణలకు) సమర్పించి తమ ఓటు హక్కును భద్రపరుచుకోవచ్చు.

## ఏపీనుంచి వలస వచ్చిన వారిలో గందరగోళం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (రాయలసీమ, కోస్తాంధ్రా) ప్రాంతాల నుండి తెలంగాణకు (ముఖ్యంగా హైదరాబాద్ మరియు చుట్టుపక్కల జిల్లాలకు) వలస వచ్చిన కుటుంబాలలో కూడా ఈ ‘ సర్’ ఓటర్ల సర్వే ప్రక్రియపై పెద్ద ఎత్తున చర్చ, కొంత గందరగోళం నెలకొంది. ఉమ్మడి ఏపీలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారిలో చాలా మందికి సొంత ఊర్లలో (ఆంధ్రప్రదేశ్లో) మరియు ప్రస్తుతం నివసిస్తున్న తెలంగాణలో కూడా ఓటు హక్కులు ఉన్నాయి. ఈ ప్రత్యేక సర్వే ముఖ్య ఉద్దేశం బోగస్ మరియు రెండు చోట్లా ఉన్న ఓట్లను ఏరివేయడమే. అందువల్ల, ఒ కే వ్యక్తికి రెండు రాష్ట్రాల్లో ఓటు ఉంటే, క్షేత్రస్థాయి పరిశీలనలో ఏదో ఒక ఓటు మాత్రమే ఉంచి, రెండో దానిని తొలగించే అవకాశం ఉంది. వలస వచ్చిన వారిలో చాలా మంది పండుగల కు, సెలవులకు లేదా సొంత పనులపై తరచూ ఆంధ్రప్రదేశ్‌లోని తమ స్వగ్రామాలకు వెళ్తుంటా రు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి సర్వే చేసే సమయంలో ఇల్లు తాళం వేసి ఉంటే, అక్కడ ఎవరూ నివసించడం లేదని భావించి ఓటును తొలగించే లేదా హోల్డ్‌లో పెట్టే ప్రమాదం ఉందని కుటుంబాలు ఆందోళన చెందుతు న్నాయి. నిపుణులు మరియు అధికారులు సూచిస్తున్న దాని ప్రకారం, వలస కుటుంబాలు తాము శాశ్వతంగా ఏ రాష్ట్రంలో ఓటు హక్కును కలిగి ఉండాలనుకుంటున్నారో ముందే నిర్ణయించుకోవడం మంచిది. బీఎల్‌ఓలు ఇంటికి వచ్చినప్పుడు తాము ఇక్కడే నివసిస్తున్నట్లు చూపే కరెంట్ బిల్లు, ఆధార్ కార్డ్ లేదా అద్దె ఒప్పం దం వంటి పత్రాలను చూపించి ఓటును సురక్షితం చేసుకోవచ్చు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నందున ఈ ఇబ్బంది లేకపోయినా, విభజన తర్వాత రెండు వేర్వేరు రాష్ట్రాలు కావడంతో ఈ నిబంధనలు కఠినంగా మారాయి.

## గ్రామీణ ప్రాంతాల్లో సిబ్బంది కొరత

గ్రామీణ ప్రాంతాలలో తగినంత మంది బూత్ లెవెల్ అధికారుల (బీఎల్ ఓలు) లేకపోవడం వల్ల సర్వే ప్రక్రియ భారంగా మారింది. పట్టణ ప్రాంతాలలో చాలా ఇళ్లకు తాళాలు ఉండటం వల్ల, కనీసం మూడు సార్లు సందర్శించాల్సి రావడం అదనపు శ్రమతో కూడుకున్నది. వీఐపీ ని వాసాలు మరియు గేటెడ్ కమ్యూనిటీలలో భద్రతా కారణాల వల్ల లోపలికి వెళ్లడం కష్టతరంగా మారింది. ప్రతి బీఎల్‌ఓ సుమారు వెయ్యి మంది ఓటర్లను కవర్ చేయాల్సి రావడం వల్ల సమయం సరిపోవడం లేదు. పాత ఓటర్ల జాబితాలు (ఉదాహరణకు 2002 నాటివి) వెరిఫై చేసే క్రమంలో ఎన్నికల కమీషన్ పోర్టల్ సరిగ్గా పనిచేయకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది.



## పాత రికార్డుల సేకరణకు ఇబ్బందులు

చాలా మంది ఓటర్లు తమ అర్హత పత్రాలను పాత రికార్డులను సేకరిం చడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గత రెండు దశాబ్దాలుగా పలుమార్లు ఇళ్లు మారిన వలసదారులు తమ ప్రస్తుత నివాసానికి తగిన ఆధారాలు చూపించలేకపోతున్నారు. ఎన్యుమరేషన్ ఫారాలు కేవలం తెలుగులోనే కాకుండా ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో కూడా అందుబాటులో ఉంచాలని ఓటర్లు డిమాండ్ చేస్తున్నారు. సర్వేలో ఏ చిన్న తప్పు దొర్లినా ఎక్కడ తమ ఓటు హక్కు తొలగిపోతుందోనని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రెండు చోట్లా ఓట్లు ఉన్నవారు చట్టపరమైన చర్యల భయంతో గందరగోళానికి గురవుతున్నారు.

## స్ప్లిట్ ఓటర్లు

ఒకే ఇంటి నంబర్ కలిగి ఉన్న ఒకే కుటుంబ సభ్యుల పేర్లు పొరపాటున ఇద్దరు వేర్వేరు బూత్ లెవెల్ అధికారులకు పంపిణీ అయితే, దానిని ఎన్నికల పరిభాషలో “స్ప్లిట్ ఓటర్లు” లేదా “ఫ్యామిలీ డీ-లింకింగ్” అంటారు. కుటుంబ సభ్యుల పేర్లు వేర్వేరు బీఎల్ ఓల పరిధిలోకి వెళ్లడం వల్ల, ఎన్ని కల రోజున వారు వేర్వేరు పోలింగ్ స్టేషన్లకు వెళ్లి ఓటు వేయాల్సి వస్తుంది. ఒకే ఇంటికి ఇద్దరు వేర్వేరు బీఎల్ ఓలు వేర్వేరు సమయాల్లో సర్వే కోసం వస్తారు. దీనివల్ల కుటుంబ సభ్యులు పదే పదే ఆధారాలు చూపించాల్సి వస్తుంది. ఒక బీఎల్ ఓ వచ్చినప్పుడు ఇంట్లో ఒకరు ఉండి, మరొకరు లేకపోతే. ఆ బీఎల్ ఓ సదరు ఓటరు అక్కడ నివసించడం లేదని భావించి మారిపోయారు కింద ఓటును తొలగించే అవకాశం ఉంది. కుటుంబం మొత్తం ఒకే చోట ఉంటు న్నా, ఓటర్ల జాబితాలో వేర్వేరుగా చూపించడం వల్ల ఓటర్లలో గందరగోళం, అలాగే రాజకీయ ప్రయోజనాల కోసం తమ ఓట్లను విడదీశారనే అనుమానాలు రేకెత్తుతాయి. ఇద్దరు బీఎల్‌ఓల వద్ద ఉన్న ఓటర్ల జాబితాలో ఒకే ఇంటి నంబర్ ఉండటం వల్ల, ఆ ఇల్లు ఖచ్చితంగా ఎవరి పరిధిలోకి వస్తుందో తేల్చడం వారికి కష్టంగా మారుతుంది. ఒకే చిరునామాను ఇద్దరు అధికారులు క్షే త్రస్థాయిలో పరిశీలించాల్సి రావడం వల్ల సమయం మరియు ప్రభుత్వ వనరులు వృథా అవుతాయి.


## ఫారం-8 నింపాలి

భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే సెక్షన్ మరియు ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఉండాలి. ఇలాంటి తప్పులు జరిగినప్పుడు, ఓట ర్లు స్వయంగా పారమ్-8 సమర్పించి, తమ కుటుంబ సభ్యులందరి ఓట్లను ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోకి మార్చమని దరఖాస్తు చేసుకోవచ్చు. సర్ ప్రక్రియలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , తెలంగాణ ఎన్నికల అధికారులు ఇటువంటి ‘స్ప్లిట్ ఓటర్లను’ గుర్తించి, సాఫ్ట్వేర్ మరియు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ద్వారా అందరినీ ఒకే బూత్ కిందికి తీసుకువచ్చే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తారు. ఈ తప్పులను సరిదిద్దడానికి ఇంటి నంబర్ల క్రమబద్ధీకరణ చేపడతా రు.





## రాజకీయ పార్టీల మధ్య పరస్పర విమర్శలు

రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో వాతావరణం



ఒక్కసారిగా వేడెక్కింది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడం అనేది రాజ్యాంగబద్ధమైన సాంకేతికపరమై ఆడిట్ ప్రక్రియ మాత్రమే. 1952 నుండి 2004 వరకు దేశంలో ఇలాంటి సర్వేలు 10 కంటే ఎక్కువ సార్లు జరిగాయి. కానీ ప్రస్తుతం తెలంగాణలో రాబోయే రాజకీయ సమీకరణాల దృష్ట్యా, ఓటర్లలో ఉన్న చిన్నపాటి ఆందోళనలను (అనగా 89 లక్షల ఓట్లలో మార్పులు) రాజకీయ పార్టీలు ఒక పెద్ద వివాదంగా మార్చి పరస్పరం బురదజల్లుడు కార్యక్రమానికి తెరలేపడంతో ఈ ప్రక్రియపై పెద్ద ఎత్తున రాజకీయ వివాదం నడుస్తోంది. ఇంతకు ముందు పశ్చిమబెంగాల్, బిహార్, అస్సాం, తమిళనాడు, కేరళ వంటి రా ష్ట్రాల్లో సర్ ప్రక్రియ సందర్భంగా లక్షలాది ఓటర్ల పేర్లను తొలగించిన విధంగానే రాష్ట్రంలో కూడా పెద్ద మొత్తంలో ఓటర్ల పేర్లు తొలగిస్తారన్న భయాలకు, విపక్షాలు ఆజ్యంపోసి యధాశక్తి వి వాదాన్ని పెంచుతుండటం వర్తమాన చరిత్ర. ఆవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ ప్రస్తుతం ఒక సాధారణ పరిపాలనా ప్రక్రియ నుండి తీవ్రమైన పొలిటికల్ స్టంట్‌గా మారింది. ప్రతి రాజకీయ పార్టీ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ ఓటర్ల జాబితా ప్రక్షాళనను తమకు అనుకూలంగా వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు (సీపీఐ), మరియు ఎంఐఎం ఈ ప్రక్రియను “ఓట్ల దొంగతనం” అని అభివర్ణిస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని వాడుకుని పేదలు, దళితులు, గిరిజనులు మరియు ముస్లిం మైనారిటీల ఓట్లను కావాలనే తొలగిస్తోందని ట్యాంక్ బండ్ వద్ద భారీ ర్యాలీలు, నిరసనలు చేపట్టాయి. చిన్న లోపాలకే ఓట్లు పోతాయనే భయాన్ని ఓటర్లలో కల్పించడం ద్వారా తమ వైపు మొగ్గు చూపేలా రాజకీయ వ్యూహం రచిస్తున్నాయి.





## 24 ఏళ్ల తర్వాత

దాదాపు 24 ఏళ్ల తర్వాత (2002 నుండి మొదటిసారిగా) కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలోని 3.38 కోట్ల మంది ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సరిచూసేందుకు ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ఇంటింటి సర్వే గురువారం నుండి ప్రారంభమైంది. ఇప్పటికే ఎన్నికల సంఘం దాదాపు 89.88 లక్షల ఓటర్ల రికార్డులలో తప్పులు ఉన్నట్లు గుర్తించడం రాజకీయ పార్టీలకు అ స్త్రం ఇచ్చినట్లయింది. ఇవి కేవలం పేర్ల స్పెల్లింగ్ తప్పులు లేదా పాత అడ్రస్లు మాత్రమేనని, వాటిని క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సరిచేస్తామని అధికారులు స్పష్టం చేసినా రాజకీయ నాయకలు పట్టించుకోవడంలేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విభజన (2014) తర్వాత చాలా మంది వలస వెళ్లినా, ఇప్పటికీ లక్షలాది మందికి రెండు రాష్ట్రాల్లోనూ ఓటు హక్కు సజీవంగా ఉంది. దీనిని గుర్తించడానికి ఎన్నికల సంఘం దగ్గర ఎలాంటి సాఫ్ట్వేర్ లేదన్న సంగతిని అధికార్లు అంగీకరించడంతో, చిన్న చిన్న తప్పుల పేరుతో లక్షలాది మంది ఓట్లను అక్రమంగా తొలగిస్తారేమోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతుండగా, దీనికి కాంగ్రెస్, బీఆర్ ఎస్లు ఆజ్యం పోస్తున్నాయి. సర్ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు తీవ్ర అసంతృప్తితో వున్నాయి. ఏఐసీసీ తెలంగాణ ఇ న్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్ ఈ సర్ ప్రక్రియను బీజేపీకి లాభం చేకూర్చేలా ఉన్న “ఓట్ల దొంగత నం” అని మండిపడ్డారు. ఆధార్, చిరునామా పత్రాలలో చిన్న తప్పులు ఉన్నాయనే నెపంతో పేదలు, గిరిజనులు, మైనారిటీల ఓట్లను తొలగిస్తే వారు తమ సొంత దేశంలోనే శరణార్థులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గందరగోళం మధ్య, క్షేత్రస్థాయిలో కాం గ్రెస్ కార్యకర్తలు అలర్ట్గా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాలని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ఎమ్మెల్యేలు, మంత్రులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షీ నటరాజన్ ఈ ప్రక్రియను బీజేపీకి లాభం చేకూర్చేలా ఉన్న “ఓట్ల దొంగతనం” అని పేర్కొంటూ, దీనివల్ల సమాజంలో వెనుకబడిన వర్గాలు, పేదలు, గిరిజనులు తమ సొంత దేశంలోనే శరణార్థులుగా మారే ప్రమాదం వుంద న్న ఆందోళన వ్యక్తం చేశారు.




## బీఆర్ఎస్, ఒక వ్యక్తికి ఒకే ఓటు నినాదం

బీఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ మరియు కేంద్ర బీజేపీ ఇద్దరినీ టార్గెట్ చేస్తూ “వన్ పర్సన్ – వన్ ఓట్” నినాదాన్ని అందుకుంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాల నుండి వలస వచ్చిన లక్షలాది మందికి రెండు చోట్లా ఓట్లు ఉన్నాయని, వాటిని ఫిల్టర్ చేయడంలో ఈ రెండు పార్టీలు విఫలమయ్యాయని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. తద్వారా తాము మా త్రమే నిజమైన ప్రజాస్వామ్య పారదర్శకతను కోరుకుంటున్నట్లు ప్రజల్లో ప్రచారం చేస్తోంది. అంతేకాదు పార్టీ ఈ ఓటర్ల జాబితా సవరణపై చాలా దూకుడుగా స్పందిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసింది. 2014 రాష్ట్ర విభజన తర్వాత లక్షలాది మందికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రెండు చోట్లా ఓట్లు ఉన్నాయి. ఈ నకిలీ లేదా డబుల్ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేసింది. ఇతర రాష్ట్రాల ఓటర్లు ఇక్కడి ఎన్నికలను ప్రభావితం చేయకుండా ఉండేం దుకు కఠినమైన సాఫ్ట్‌వేర్ ఫిల్టర్లను ఉపయోగించాలని కోరింది. అధికార కాంగ్రెస్ లేదా కేంద్రంలోని బీజేపీ తమకు అనుకూలంగా ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను సర్వే పేరుతో అక్రమంగా తొలగించే అవకాశం ఉందని, అలా జరిగితే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ , కాంగ్రెస్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ ఈ ప్రక్రియపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయడమే కాదు, హైదరాబాద్ పాతబస్తీ వంటి ప్రాంతాలలో కేవలం చిన్న చిన్న పత్రాల లోపాల వల్ల ముస్లింల ఓటింగ్ హక్కులు పోయే ప్రమాదం వుందన్న అనుమానం వ్యక్తం చేశారు.




## దేశ రక్షణ అంశంగా మార్చిన బీజేపీ

విపక్షాల ఆరోపణలను తిప్పికొడుతూ బీజేపీ దీనిని “దేశ రక్షణ, బోగస్ ఓట్ల ఏరివేత” అంశంగా మార్చింది. హైదరాబాద్ పాతబస్తీలో ఐదువేల నుండి పదివేల మంది పాకిస్తానీయులు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు నకిలీ పత్రాలతో ఓటర్లుగా చేరారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆరోపించారు. వారిని కాపాడటానికే కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించడం ద్వారా హిందూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే పొలిటికల్ సెంటిమెంట్ను వాడుకుంటోంది. ఈ సర్ సర్వే ద్వారా అలాంటి అక్రమ చొరబాటుదారుల ఓట్లను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ “ఓటు బ్యాంక్” దెబ్బతింటుందనే భయంతోనే ఈ ఉమ్మడి డ్రామాలు ఆడుతున్నాయని తెలంగాణ బీజేపీ నేతలు విమర్శించారు. ముస్లిం మైనారిటీలను భయభ్రాంతులకు గురిచేసి రాజకీయ లా భం పొందడానికే వారు ఈ సర్వేను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రతి అర్హుడైన భారతీయ పౌరుడికి ఓటు హక్కు ఉండాలనేదే కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఉద్దేశ మని బీజేపీ స్పష్టం చేసింది.




ఈ ప్రత్యేక సవరణ వల్ల బోగస్ ఓట్లు తొలగిపోయి, ఎన్నికల ప్రక్రి య మరింత పారదర్శకంగా మారుతుందని సమర్థిస్తోంది. ఈ విధంగా సర్ ప్రక్రియపై ప్రజల్లో మరిన్ని అనుమానాలు రేకెత్తించడం ద్వారా రాష్ట్ర రాజకీయాన్ని మరింత గందరగోళంలో నెట్టేశాయి!



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

శుక్రవారం 26-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 80 రూ॥ 6.00







# తుంగభద్రకు 33 కొత్త గేట్లు

## మూడు రాష్ట్రాల సీఎంల చారిత్రాత్మక కలయిక







## రూ.51 కోట్లతో 33 స్పిల్‌వే గేట్ల పునరుద్ధరణ

- చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్ చేతుల మీదుగా ప్రారంభం
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో జల సహకారానికి కొత్త అధ్యాయం

బళ్లారి, నేటిధాత్రి:

దక్షిణ భారత జలవనరుల చరిత్రలో మరో కీలక ఘట్టానికి తుంగభద్ర ప్రాజెక్టు వేదికైంది. కర్ణాటకలోని హోసపేట సమీప తుంగభద్ర డ్యాంలో రూ.51 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33 నూతన స్పిల్‌వే గేట్లను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. మూడు రాష్ట్రాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2024 ఆగస్టులో తుంగభద్రకు వచ్చిన భారీ వరదల కారణంగా 19వ గేటు కొట్టుకుపోవడంతో ప్రాజెక్టు భద్రతపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అనంతరం నిపుణుల కమిటీ సూచనల మేరకు ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో 33 కొత్త స్పిల్‌వే గేట్లను ఏర్పాటు చేశారు. కేవలం ఆరు నెలల వ్యవధిలో ఈ భారీ పనులను పూర్తి చేయడం ప్రాజెక్టు చరిత్రలో విశేష ఘట్టంగా నిలిచింది.

గేట్ల ప్రారంభోత్సవం అనంతరం కొప్పల్ జిల్లా మునీరాబాద్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మూడు రాష్ట్రాల నాయకులు జలవనరుల సంరక్షణ, నదుల అనుసంధానం, సాగు–తాగునీటి సమస్యలు, అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారం వంటి అంశాలపై కీలక సందేశాలు ఇచ్చారు.

**"పంచాయితీలు కాదు... పరిష్కారాలు కావాలి" – సీఎం రేవంత్ రెడ్డి**

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ కార్యక్రమం కేవలం ఒక నిర్మాణ ప్రాజెక్టు కాదని, మూడు రాష్ట్రాల రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

- 2024 వరదల్లో దెబ్బతిన్న 19వ గేటు తర్వాత భారీ పునరుద్ధరణ
- ఒకే వేదికపై చంద్రబాబు – రేవంత్ – డీకే శివకుమార్
- కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో జల చర్చలు
- "పంచాయితీలు కాదు.. పరిష్కారాలు కావాలి" – రేవంత్
- "ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు" – చంద్రబాబు
- గంగా–గోదావరి–కావేరి నదుల అనుసంధానానికి పిలుపు
- అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారానికి కొత్త ఆశలు
- రాయలసీమ, పాలమూరు, బళ్లారి రైతులకు ప్రయోజనం
- తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ చరిత్రలో నిలిచే ఘట్టం.

"తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలుస్తుంది. మూడు తరాలుగా కొనసాగుతున్న సమస్యలకు ఈ 33 గేట్లు పరిష్కార మార్గం చూపబోతున్నాయి.

12లో

## ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

- అభివృద్ధిని ఓర్వలేకపోతున్న బావా–బామ్మర్దులు
- ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్



హైదరాబాద్, నేటిధాత్రి:

ఇందిరాగాంధీ ఎస్టీ రిజర్వేషన్లు ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవారు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల అభ్యున్నతి కోసం పనిచేసే ప్రభుత్వం తమదేనని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని ఆకాంక్షించారని, ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమైందని, అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి బావా–బామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లకు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. రూ. 1.78 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులను తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి రూ. 5.78 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్‌కు చెందిన లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై విచారణ

### స్పీకర్ తీర్పు కాపీలను సమర్పించాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, నేటిధాత్రి:

పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. గతంలో ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పలువురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు పరిశీలించింది. విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌంటర్ దాఖలు చేయాలని మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో కేసు విచారణను వాయిదా వేస్తూ తదుపరి విచారణను జూలై 22కు నిర్ణయించింది.

## గతాన్ని మరచిపోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

- ఇకముందు మిమ్మల్ని బాగా చూసుకుంటా
- వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అంటూ కార్యకర్తలకు కేటీఆర్ భరోసా

వికారాబాద్, నేటిధాత్రి:

వచ్చే ఐదేళ్లలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా నడిపించే బాధ్యత తనదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు. 2028లో మీ అందరి ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ఆ తర్వాత పార్టీ బాధ్యతలను తాను చూసుకుంటానని అన్నారు.

"మీకు రావాల్సిన పదవులు, జరగాల్సిన లాభం, మీకు దక్కాల్సిన గౌరవం వచ్చేలా చూసే బాధ్యత నాది. గతాన్ని మరిచిపోండి. చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఉద్యమంలో పనిచేసిన కొందరు కార్యకర్తలకు తమకు జరగాల్సిన న్యాయం జరగలేదనే భావన



ఉండొచ్చు. వారందరినీ నేను కోరుతున్నాను" అని కేటీఆర్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గతంలో జరిగిన చిన్నచిన్న పొరపాట్లు మళ్లీ జరగకుండా చూస్తామని మాటిచ్చారు. వాస్తవానికి ప్రభుత్వం మీద ఎక్కువ దృష్టి పెట్టామని, పార్టీ మీద అంతగా దృష్టి పెట్టలేదన్నారు. కొత్త రాష్ట్రం, కొత్త వ్యవస్థ కావడంతో తెలంగాణకు బలమైన పునాది వేయాలనే ఆలోచనతో పనిచేశామని చెప్పారు. "మన రాష్ట్రాన్ని ఎగతాళి చేసిన వారి ముందు తలవంచకుండా, తెలంగాణ పరిపాలన సామర్థ్యాన్ని నిరూపించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాం" అని పేర్కొన్నారు.

ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత చెమట చిందిస్తే, యుద్ధ సమయంలో అంత తక్కువ రక్తం కారుతుందని గుర్తు చేశారు. ఈ సమయంలో పార్టీని బలోపేతం చేసుకుంటే రేపు ఎన్నికలు వచ్చినప్పుడు ఇబ్బందులు ఉండవని అన్నారు. ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ఐడీ కార్డు అందిస్తామని, భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కార్డు గౌరవప్రదమైన గుర్తింపుగా ఉంటుందని తెలిపారు.

12లో



## పేదలకు గూడు.. భద్రాద్రికి వైభవం

### భద్రాచలం ఆలయ అభివృద్ధికి రూ.351 కోట్లతో శ్రీకారం



- పేదల సొంతింటి కల సాకారం దిశగా తెలంగాణ ప్రభుత్వం
- క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లు
- జూన్ 28లోగా లొకేషన్ల ఖరారు.. జూలై తొలి వారంలో బ్రోచర్ విడుదల
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:

పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు వారి జీవనోపాధి, పిల్లల విద్య, కుటుంబ వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత సమీప ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన నివాస సదుపాయం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి

12లో

## ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

- రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశాం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అప్పులు చేసి ఇస్తున్నాం
- పది వేల కోట్లు నష్టం వచ్చినా పంటలు కొనుగోలు చేశాం
- సీఎం సభావేదికను పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటిధాత్రి:

ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. జూలై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు

12లో

# మంచి కోసం, జనం కోసం పనిచేసే వారే సమాజానికి ఆదర్శం.

**సంపాదించిన జ్ఞానం యువతరానికి అందించేందుకు కృషి చేస్తున్న....కులాభిమానం ఉండాలి, కులపిచ్చి వద్దు సేవలోనే అసలైన ధర్మం....కాకతీయ కమ్మ సేవా సమితి కళ్యాణ మండపం ప్రారంభం లో మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి....**



**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలోని దుర్గాపురం వై జంక్షన్ వద్ద కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు గురువారం ఘనంగా ప్రారంభించారు. కోదాడకు చేరుకున్న ఆయనకు సమితి నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ. తాను పదవి విరమణ చేశానే గానీ పెదవి విరమణ చేయలేదని వ్యాఖ్యానించి సభికులను ఆకట్టుకున్నారు. తాను సంపాదించిన జ్ఞానాన్ని యువతరానికి అందించేందుకు దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నానని తెలిపారు. మంచి పనులు చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సర్వేజనాః సుఖినో భవంతు అనే భావనతో సమాజం వసుధైక కుటుంబంగా ఉండాలని ఆకాంక్షించారు.సంపదకు మనం ధర్మకర్తలమని, ప్రతిఫలాపేక్ష లేకుండా చేసే పనినే ధర్మమని పేర్కొన్నారు. ఇష్టపడి, కష్టపడి పని చేస్తే ఎవరూ నష్టపోరని యతి ప్రాసలతో ప్రసంగాన్ని రంజింపజేశారు. ఆవు, చెట్టు పరులకు ఉపకారం కోసం జీవిస్తాయని, మనుషులు కూడా సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రకృతిని ప్రేమించి కాపాడాలని, ప్రస్తుతం ప్రకృతి పరితపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. నేచర్ అండ్ కల్చర్ ఫర్ ఎ బ్రైట్ ఫ్యూచర్ అనే సందేశాన్ని అందించారు.కులం ఉండవచ్చుని, కానీ కులపిచ్చి ఉండకూడదని స్పష్టం చేశారు. సేవా భావంతో అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను న్యాయవాదిగా మారాలనుకున్నప్పటికీ, అత్యవసర పరిస్థితుల ప్రభావంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తన బాల్య జీవితంలోని పలు సంఘటనలను సభికులతో పంచుకున్నారు.రాజకీయాల్లో ఉన్నవారు తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేయాలని వెంకయ్య నాయుడు చేసిన సూచనలను ప్రస్తావిస్తూ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ కోవకు చెందిన నాయకుడని వెంకయ్య నాయుడు ప్రశంసించారు. కళ్యాణ మండప నిర్మాణానికి భూ విరాళాలు అందించిన దాతలను అభినందించిన ఆయన, సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాకతీయ కమ్మ సేవా సమితి బాధ్యులు, దాతలు, ప్రముఖులు, సభ్యులు, వివిధ రంగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.అనంతరం సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ళ సీతారామయ్య, సంఘం కోదాడ అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, ఉపాధ్యక్షులు మార్తి మాధవరావు, సంయుక్త కార్యదర్శి కనగాల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్సీ తొండాపూ



దశరథ జనార్దన్ రావు, మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కమ్మ సేవా సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రత్నాకర్ రావు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

**ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ డిమాండ్.**



**నర్సంపేట, నేటిధాత్రి:** రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా విడుదల చేయకుండా పెండింగ్ లో ఉంచిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్స్ వెంటనే విడుదల చేయాలని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యార్థులకు మేలు జరుగుతుందని భావించి తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో నిలిచారని,కానీ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల, విద్యా వ్యవస్థ పట్ల తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శించి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నాయని ఇది చరిత్రలో క్షమించరాని తప్పిదమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను బాగు చేయాల్సిన ప్రభుత్వాలు, వారి జీవితాలతో ఆడుకుంటున్నారని, కనీసం రియంబర్స్ మెంట్ బకాయిలను కూడా చెల్లించలేని ఈ ప్రభుత్వాలు ఇక ప్రజలకు ఏమి మేలు చేస్తాయని ప్రశ్నించారు. బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో లక్షల్లో ఉన్నారని, వారికి కనీసం ఉపాధిని కూడా చూపించలేని ప్రభుత్వాలు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నాయని, ఇలాంటి ప్రభుత్వాలు సమాజ అభివృద్ధికి విఘాతం కలిగించడమే తప్ప మరేమి చేయలేవని, ఇలాంటి ప్రభుత్వాల పనితీరును కోర్టులు తీవ్రంగా పరిగణించి ప్రభుత్వాలపై నిధుల విడుదలకు ఒత్తిడి తీసుకురావాలని కోరినారు. సుమారు 10వేల కోట్లకు కేవలం 400 కోట్లు మాత్రమే విడుదల చేశారని మిగిలిన 9600 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు మానుకొని, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించి మీ యొక్క చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. లేని పక్షంలో విద్యార్థులను సంఘటితం చేసి విద్యార్థి ఉద్యమాలను నిర్మిస్తామని హెచ్చరించారు.

# శేరిలింగంపల్లి డివిజన్లో ఓటర్ల సవరణ ప్రక్రియ ప్రారంభం

**బిఎల్ఓలతో కలిసి బీఆర్ఎస్ నేత గుర్ల తిరుమలేష్ ఇంటింటి సర్వే**



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురువారం శేరిలింగంపల్లిలో అధికారికంగా మొదలైంది.

ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గుల్మార్ పార్క్,నేతాజీ నగర్,డాక్టర్స్ కాలనీ ప్రాంతాల బూత్ లెవల్ అధికారులు బిఎల్ ఓలతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు గుర్లా తిరుమలేష్ గుల్మోహర్ పార్క్ లైబ్రరీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ యొక్క వివిధ అంశాలపై వివరంగా చర్చించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సరిచూడడం,అర్హులైనవారిని చేర్చడం,మృతులు,వలస వెళ్లినవారు, డూప్లికేట్ పేర్లు తొలగించడం వంటి కార్యక్రమాలను సమీక్షించారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న ఈ సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజల సహకారం కీలకమని తిరుమలేష్ అన్నారు.ఈ సమావేశంలో బూత్ లెవల్ అధికారులు తమ సమస్యలు, సవాళ్లను వివరించగా,వాటిని పరిష్కరించడానికి అన్ని విధాల సహకరిస్తామని తిరుమలేష్ హామీ ఇచ్చారు. ప్రజలు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందా లేదా అని తనిఖీ చేసుకోవాలని, ఏవైనా మార్పులు, సవరణలు ఉంటే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుంది.ఆ తర్వాత డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేసి,క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్ స్వీకరించి,అక్టోబర్ 1న ఫైనల్ జాబితా వెలువరించనున్నారు.

# లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పులి వేణు గెలుపు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ది కాకతీయఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది 320 ఓట్లు ఉండగా 302 ఓట్లు పోలయ్యాయి అధ్యక్షుడు బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలబడ్డారు కానీ ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో అధ్యక్షులుగా పులి వేణుగోపాల్ గౌడ్ గెలుపొందారు ఉపాధ్యక్షులుగా – కవటం సురేందర్. ప్రధాన కార్యదర్శి– బొంతల రాజు సహాయ కార్యదర్శిగా– మేకల శ్రావణ్ కుమార్. కోశాధికారిగా– చిత్తారి రాకేష్ పటేల్ గెలుపొందారు అనంతరం బాణా చంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఓట్లు వేసి గెలిపించినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం రానున్న రోజుల్లో లారీ ఓనర్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం పని చేస్తాం అని వారు అన్నారు


# కళ్యాణ్ లక్ష్మి చెక్ లు పంపిణి



**గుండాల, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం గుండాల మండల పరిధిలో మండల రెవిన్యూ కార్యాలయ ప్రాంగణంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ సంగీత అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కార్యదర్శి ఎస్కె ఖధీర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు అయిన కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పడుగోనిగూడెం గ్రామ సర్పంచ్ ఈసం సంజీవరావు, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం

**మెట్ పల్లి సీఐ సురేష్ బాబు**



**మెట్పల్లి, నేటిధాత్రి:** పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారు ఎలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటున్నారో ఎప్పటికప్పుడు గమనించాలని మెట్పల్లి సిఐ సురేష్ బాబు సూచించారు.

గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొంతమంది యువత వివిధ రకాల మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువతను ఉన్నత లక్ష్యాల సాధనకు దూరం చేస్తోందని అన్నారు. పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు, వారి రోజువారీ అలవాట్లు ఎలా ఉన్నాయనే విషయాలను తల్లిదండ్రులు గమనిస్తూ, అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. గంజాయి వ్యసనం కారణంగా రేపటి యువత నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సీఐ సురేష్ బాబు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా గంజాయి రవాణా, విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయిని పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. గంజాయి నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా ఈగిల్ టీమ్‌ను ఏర్పాటు చేసి నిఘా చర్యలను ముమ్మరం చేసిందని సిఐ సురేష్ బాబు తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

# నూతన వధువరులను

## ఆశీర్వధించిన కాంగ్రెస్ నాయకులు.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రనికి చెందిన గుండా సురేష్ రమ్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించిన మండలం కాంగ్రెస్ నాయకులు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ గంగ ధర రవీందర్, మండలం యూత్ ప్రెసిడెంట్ అల్లకొండకుమార్, కాంగ్రెస్ నాయకులు నరేందర్,బుర్ర శ్రీనివాస్, రాయ కొమురు, సర్పంచి రవి, మాజీ సర్పంచి వేంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదలకు మరింత గౌరవం:

**డిసిసి ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముల్తానీ....**



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదలకు ప్రజా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, గత దశబ్ద కాలంలో ఒక్క ఇళ్ళు నిర్మించి ఇవ్వని గత ప్రభుత్వం.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగానే ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అర్హులైన వారికీ ఇల్లు మంజూరు చేసి 5 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని సంగారెడ్డి జిల్లా కంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముల్తాని పటేల్ అన్నారు. నేడు మధ్యాహ్నం ఝరాసంగం మండలంలోని మచ్నూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును లబ్ధిదారుల ఆహ్వానం మేరకు ముల్తానీ రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**బీ.ఎల్.వో.ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**జగిత్యాల, నేటిధాత్రి:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎన్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.గురువారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ హకీమ్,సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.


# రేపటి ఉచిత వైద్య శిబిరన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:

**నిష్ణతులైన డాక్టర్లచే వైద్య సేవలు : ఎన్హెచ్ఆర్సి జిల్లా అధ్యక్షులు వినయ్ పవర్**




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహిరాబాద్. నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలనే సదుద్దేశంతో మొగుడం పల్లి మండలంలోని ఉప్పర్ పల్లి తండాలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగిందని, క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో వినయ్ పవర్ ఆధ్వర్యంలో శనివారం అనగా ఈ నెల 27 నాడు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యాంప్‌నకు స్పెషలిస్ట్ డాక్టర్లు విచ్చేస్తున్నారు.27 తేదీ: (శనివారం )సమయం: ఉదయం 10:00గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు స్థలం: మోతిమాత దేవాలయం ఆవరణలో ఉంటుందని, అందించే వైద్య సేవలు : ఉచిత పరీక్షలు ఉచిత ఆర్థోపెడిక్ సంప్రదింపులు, ఉచిత వైద్య సంప్రదింపులు ఉచిత ఈసీజీ, ఉచిత మందులు, ఉచిత షుగర్ టెస్ట్ సదుపాయం ?అన్ని రకాల బ్లడ్ టెస్టులు (రక్త పరీక్షలు) ?బీపీ మరియు షుగర్ పరీక్షలుస్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత వైద్య సలహాలు, మందుల పంపిణీ చెయ్యడం జరుగుతుందని వినయ్ పవర్ అన్నారు. గమనిక ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఓటరు సవరణ లో ఆర్ ఐ రాజు



**గణపురం, నేటిధాత్రి:** భూపాలపల్లి నియోజకవర్గం, గణపురం మండల కేంద్రంలో , బూత్ నెం. 141, ఎర్రమ్మ గడ్డ పరిధిలో కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు సవరణ కార్యక్రమం జరుగుతోంది. ఆర్ ఐ రాజు మాట్లాడుతూ తాసిల్దార్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలోబూత్ నెం. 141 పరిధిలోని బిఎల్ఓ కు ఓటర్లందరూ ఇంటికి వచ్చిన బీఎల్ఓ కి సహకరించి, మీ వివరాలను సరిగ్గా నమోదు చేయించుకోవాలని అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం అనాహర్లు పేర్లు తొలగించడం ప్రధాన ఉద్దేశం మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించండి అవసరం అయితే పేరు నమోదు సవరణలు లేదా మార్పు వెంటనే పూర్తి చేసుకోండి ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా వ్యవహరించాలి ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి బలం మీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. ఈ కార్యక్రమంలో ఆకు దారి మల్లేష్ బి ఎల్ ఓ ఆలూరి కోమల ఓటరు తిక్క వసంత తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిర్మూలనకు యువతే మార్గదర్శకులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లాలోని మహేశ్వర మెడికల్ కాలేజీలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్ సప్తాహ్-–2026" కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ సప్తాహ్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వ్యసన సమస్యలతో బాధపడుతున్న వారికి కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 14446 డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య, విద్యాశాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో నెలకొంటున్న శాంతి

- ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్లో సానుకూల పరిస్థితి
- 72.28 డాలర్లకు పడిపోయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర
- బంగారం ధరలు కూడా భారీగా తగ్గనున్నట్లు అంచనా



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడంతో చమురు రవాణాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలు వేగవంతమవుతున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో గత కొన్ని రోజులుగా చమురు ధరలు భారీగా దిగొస్తున్నాయి. తాజాగా బ్రెంట్ క్రూడ్ ధర అమెరికా-ఇరాన్ యుద్ధానికి ముందు స్థితికి పడిపోవడం ఊరటనిస్తోంది.

గురువారం ఉదయం బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.28 డాలర్లకు పడిపోయింది. క్రితం సెషన్‌తో పోలిస్తే దీని ధర 4 శాతం మేర తగ్గడం గమనార్హం. ఇక వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడాయిల్ ధర 1.69 శాతం తగ్గి బ్యారెల్‌కు 69.15 డాలర్లు పలికింది. ఇటీవలి కాలంలో దీని ధర 70 డాలర్ల దిగువకు చేరడం ఇదే తొలిసారి.

గడిచిన 24 గంటల్లో హర్మూజ్ జలసంధి ద్వారా కనీసం 2 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా అయినట్లు అమెరికా ఇంధన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. రాబోయే కొన్ని వారాల్లోనే ఈ జలమార్గంలో చమురు రవాణా యుద్ధానికి ముందు స్థాయికి పెరుగుతుందని అంచనా వేసింది.

పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి.

అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3,996 డాలర్లకు చేరింది. వెండి ధర 57.35 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

దీంతో హైదరాబాద్ విపణిలో గురువారం ఉదయం 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1.44 లక్షలు పలికింది. కిలో వెండి ధర రూ.2.22 లక్షలకు దిగొచ్చింది.

మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ.1.41 లక్షలు (10 గ్రాములకు), వెండి ఫ్యూచర్స్ ధర రూ.2.13 లక్షలు (కిలోకు)గా ట్రేడ్ అవుతోంది.

మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కూడా గురువారం లాభాల్లో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా బ్యాంకింగ్, స్థిరాస్తి రంగ సూచీల్లో కొనుగోళ్లు సూచీలకు మద్దతుగా నిలిచాయి.

దీంతో ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 511.62 పాయింట్లు పెరిగి 77,502 వద్ద, నిఫ్టీ 150 పాయింట్ల లాభంతో 24,172 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 22 పైసలు పెరిగి 94.33 వద్ద కొనసాగుతోంది.

# ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం!

డెస్క్, నేటిధాత్రి:

ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూడాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతలాకుతలమైంది. సునామీ వచ్చినంత పనైంది. మళ్లీ కోలుకోవడం ఎలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక పరిస్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేశాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది.

ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానాన తాను బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మూజ్ జలసంధి తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు ఇది పెద్ద ఊరట అని చెప్పాలి.

అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో, వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో వారితో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో వారితో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ట్రంప్ చూడడం మానుకోవాలి.

ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికీ పీకల్లోతు ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయిందనే విమర్శలు ఉన్నాయి. అక్కడ చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. వలసదారులను వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు సమస్యాత్మకంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇది ఒక సమస్యగా మారింది.

ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హర్మూజ్ జలసంధి తెరుచుకోవడంతో స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం ఏర్పడింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి. అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి.

ఈ క్రమంలో భారత్--ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం, సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది.

దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది.



భారత్-ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు, ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు.

2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది.

అయితే 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది. ఇదే గరిష్ఠ స్థాయి.

2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది.

అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాల్సి వచ్చింది.

ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది.

ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. అయితే భారత రిఫైనరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్, బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.

# ట్రిపుల్ తలాక్ ఉండాల్సిందే

- బహుభార్యత్వం కూడా సమర్థనీయమే
- మహారాష్ట్ర అసెంబ్లీలో ఎన్‌సీపీ ఎమ్మెల్యే సనా మాలిక్ వ్యాఖ్యలు
- తిప్పికొట్టిన బీజేపీ ఎమ్మెల్యేలు.. పాక్‌కు వెళ్లాలని హితవు



ముంబై, నేటిధాత్రి:

మహారాష్ట్ర రాజకీయాల్లో యూనిఫామ్ సివిల్ కోడ్, ట్రిపుల్ తలాక్ అంశాలపై కొత్త వివాదం చెలరేగింది. ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యే సనా మాలిక్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అలాగే ఆమె వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు కూడా వస్తున్నాయి.

మహారాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే సనా మాలిక్ చేసిన ప్రకటన కలకలం రేపింది. భారత్‌లో ఖురాన్ ఆధారిత చట్టాలను అమలు చేయాలని, ట్రిపుల్ తలాక్‌ను సమర్థించాలని మాలిక్ డిమాండ్ చేశారు. పాకిస్తాన్, ఖురాన్, ముస్లిం వ్యక్తిగత చట్టాలను ఉటంకిస్తూ, భారతదేశంలో ఇస్లామిక్ చట్టాన్ని అమలు చేయాలని ఎన్‌సీపీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. పాకిస్తాన్ లాగే భారత్ కూడా ఇస్లామిక్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు.

ట్రిపుల్ తలాక్‌ను సమర్థిస్తూ సనా మాలిక్ మాట్లాడుతూ.. విడాకుల్లో వివిధ రూపాలు ఉన్నాయి. తలాక్-ఎ-హాసన్, తలాక్-ఎ-అహ్సన్, తలాక్-ఎ-బిద్దత్ అనే మూడు రకాల విడాకులు ఉన్నాయి. ట్రిపుల్ తలాక్‌కు సంబంధించి ఆమోదించిన చట్టం అప్పటికే ఆచరణలో విస్తృతంగా అమలులో లేని ఒక వ్యవస్థపై ఆధారపడి ఉంది. దాని ప్రస్తావన ఎక్కడా లేదు.

ఆ తర్వాత బహుభార్యత్వం గురించి మాట్లాడుతూ, బహుభార్యత్వం కేవలం ఒక మతంలోనే కాకుండా ప్రతి మతంలోనూ ప్రబలంగా ఉంది. ముస్లింలలో బహుభార్యత్వం గురించి బోధిస్తారు. దానిని పాటించాలి. దీని కోసం ఒక చట్టాన్ని రూపొందించాలని అన్నారు.

తన వ్యాఖ్యలకు సంబంధించి సనా మాలిక్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ఒక వీడియోను పంచుకున్నారు. ట్రిపుల్ తలాక్ చట్టం అమలుపై అసెంబ్లీలో తన అభిప్రాయాన్ని వెల్లడించానని, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అన్ని మతాలకు సమానంగా వర్తించే చట్టాలు ఉండాలని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

అలాగే, ఈ అంశంపై జరిగిన చర్చలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి యోగేష్ కదమ్ స్పందించారని, చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత అవి అన్ని మతాలకు వర్తిస్తాయని ఆయన చెప్పినట్లు వెల్లడించారు.

ఇదిలా ఉండగా, ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు సనా మాలిక్‌పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రభుత్వ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే నితేష్ రాణే మాట్లాడుతూ, ట్రిపుల్ తలాక్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకున్నప్పటికీ, అసెంబ్లీలోని కొందరు ఖురాన్, ముస్లిం గ్రంథాలను ఉటంకిస్తూ యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ)ను ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నారని అన్నారు.

యూసీసీ గురించి రాజ్యాంగంలో ప్రస్తావించారు. కానీ కొందరు తమ చట్టవిరుద్ధ చర్యలను సమర్థించుకోవాల్సి వచ్చినప్పుడు మాత్రమే దానిని ప్రస్తావిస్తారని విమర్శించారు. ఎవరైనా దేశ చట్టాలను, రాజ్యాంగాన్ని పాటించకూడదనుకుంటే వారు తమ పదవికి రాజీనామా చేసి పాకిస్తాన్‌కు వెళ్లిపోవాలని సూచించారు.

# వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు



- 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు
- నేలమట్టం అయిన భారీ భవనాలు.. ఇళ్లు, భవన సముదాయాలు
- ప్రాథమిక సమాచారం మేరకు 32 మంది మృతి
- దాదాపు శతాబ్దకాలం తర్వాత అతిపెద్ద భూకంపంగా నమోదు
- అత్యవసర పరిస్థితి ప్రకటించిన తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్

కారకాస్, నేటిధాత్రి:

వెనిజువెలాలో కేవలం నిమిషం వ్యవధిలో రెండుసార్లు భారీ భూకంపాలు సంభవించి దేశాన్ని వణికించాయి. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతతో, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూప్రకంపనలు నమోదయ్యాయి. ఈ భూకంపాల ధాటికి భారీ భవనాలు నేలమట్టమయ్యాయి. లా గువైరా ప్రాంతం తీవ్రంగా ప్రభావితమైంది.

ప్రాథమిక సమాచారం మేరకు 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తెలిపారు. డజన్ల కొద్దీ భవనాలు కూలిపోయాయని, వీలైనంత త్వరగా బాధితులను రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. లా గువైరా రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందన్నారు.

దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరోన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూకంపంసంభవించినట్లు పేర్కొంది. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో ఈ స్థాయి భూకంపం నమోదైంది.

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూకంపాల కారణంగా అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

మొదటి భూకంపం సంభవించిన వెంటనే భారీ భవనాలు కూలిపోవడం ప్రారంభమైంది. అనేక చిన్న ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఏం జరుగుతుందో అర్థం చేసుకుని ప్రాణరక్షణ కోసం ప్రజలు పరుగులు తీసేలోపే అంతకంటే తీవ్రతతో రెండో భూకంపం సంభవించింది. దీంతో మరింత విధ్వంసం చోటుచేసుకుంది.

కొన్ని భారీ భవనాలు పూర్తిగా కూలిపోగా, మరికొన్ని భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో అనేక మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. తమ కుటుంబ సభ్యులను రక్షించేందుకు స్థానికులు తీవ్రంగా ప్రయత్నించారు.

వెనిజువెలాలోని సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం పైకప్పు కూడా కూలిపోయింది. దీంతో టెర్మినల్ మొత్తం దుమ్ముతో నిండిపోయింది. కొంతమంది ప్రయాణికులు తమ లగేజీతో బయటకు పరుగులు తీయగా, మరికొందరు లోపలే సురక్షిత ప్రదేశాల్లో ఆశ్రయం పొందారు.

తీరప్రాంత నగరమైన లా గువైరాలో కూలిపోయిన భవనాలు, దుమ్ముతో నిండిన వీధులు, నిర్మానుష్యంగా మారిన రహదారులు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. రాజధాని కారకాస్‌లోనూ భారీ విధ్వంసం చోటుచేసుకుంది. స్థానికులు ప్రాణభయంతో కేకలు వేస్తున్న దృశ్యాలు ఆవేదన కలిగిస్తున్నాయి.

జంట భూకంపాల అనంతరం తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. వెనిజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో కూడా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నల్లగొండలో నలుగురి అనుమానాస్పద మృతి కేసు

## పోలీసుల అదుపులో ఆరుగురు సుపారీ హంతకులు?

నల్గొండ, నేటిధాత్రి:

జిల్లా కేంద్రంలోని తెలంగాణ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి అనుమానాస్పద మృతి కేసు కీలక మలుపు తిరిగింది. భార్యాభర్తలు మహ్మద్ సుల్తాన్ (45), హసీనా (38), కుమారుడు ముజామిల్ (20), కూతురు అఫోర (14)ను నిందితులు విచక్షణారహితంగా హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. సుపారీ గ్యాంగ్‌లోని ఆరుగురు సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్టు సమాచారం. కుటుంబ గొడవలు, ఆస్తి తగాదాలే హత్యలకు కారణంగా భావిస్తున్నారు. ఈ నెల 22న హత్యలు జరగగా.. ఘటనాస్థలిలో ఏ ఒక్క ఆధారం లభ్యం కాకపోయినప్పటికీ పోలీసులు తీవ్రంగా శ్రమించి సుపారీ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసినట్లు ఫోరెన్సిక్ నివేదికలో తేలిందని పోలీసులు తెలిపారు.

నగరంలోని ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగులు విక్రయించే వ్యాపారం చేస్తున్నారు. దంపతుల మధ్య కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. మద్యం తాగి తరచూ ఇంటికి వచ్చి సుల్తాన్ గొడవ పెట్టుకునేవారని స్థానికులు చెబుతున్నారు.

వీరి కుమారుడు ముజామిల్ ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కుమార్తె అఫోర ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది.

సుల్తాన్ మొదటి భార్య మృతిచెందింది. హసీనాతో రెండో వివాహం కాగా ప్రస్తుతం ఉన్న పిల్లలిద్దరూ సుల్తాన్ మొదటి భార్య పిల్లలని స్థానికులు చెబుతున్నారు.

# వెనిజువెలాకు మోదీ ఆపన్నహస్తం

- సాయం అందిస్తామని ప్రకటన
- సహకారానికి సిద్ధంగా ఉన్నామన్న ట్రంప్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

వెనిజువెలాలో సంభవించిన వరుస భూకంపాల నేపథ్యంలో ప్రపంచ దేశాలు సహాయం అందించేందుకు ముందుకు వస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో వెనిజువెలాకు భారత్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా వెనిజువెలా ప్రజలకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత సంస్థలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అమెరికా విదేశాంగ శాఖ కూడా సహాయక బృందాలను సిద్ధం చేసినట్లు వెల్లడించింది.

## భూకంపాలపై గూగుల్ ముందే హెచ్చరికలు

కారకాస్, నేటిధాత్రి:

వెనిజువెలాలో సంభవించిన వరుస భూకంపాలకు ముందు కొన్ని స్మార్ట్‌ఫోన్లకు గూగుల్ అలర్ట్‌లు పంపినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు వైరల్ అవుతున్నాయి.

ఆండ్రాయిడ్ ఫోన్లలో ఉండే యాక్సిలరోమీటర్ సెన్సార్ భూమిలోని సూక్ష్మ కంపనాలను గుర్తించగలదు. ఈ సిగ్నళ్ల ఆధారంగా గూగుల్ ఆండ్రాయిడ్ ఎర్త్‌క్వేక్ అలర్ట్ సిస్టమ్ భూకంప సూచనలను విశ్లేషిస్తుంది. ఒక ప్రాంతంలోని అనేక ఫోన్ల నుంచి ఒకే విధమైన సంకేతాలు అందితే, ప్రమాదం ఉన్న ప్రాంతాలకు హెచ్చరికలు పంపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ సదుపాయం అందుబాటులో ఉంది. భూకంప తీవ్రత ఆధారంగా 'బి అవేర్ అలర్ట్', 'టేక్ యాక్షన్ అలర్ట్' అనే రెండు రకాల హెచ్చరికలు జారీ చేస్తుంది. మన దేశంలో కూడా 2023 నుంచి ఈ వ్యవస్థ అందుబాటులో ఉంది.

# జాతీయ సెలవు దినం కావడంతో ప్రజలంతా ఇంటివద్దే

- ప్రాణనష్టం భారీగా ఉండొచ్చంటున్న యూఎస్ జియోలాజికల్ సర్వే
- ప్రజలు ఇళ్లను వదిలి బయటకు రావాలని పిలుపు



కారకాస్, నేటిధాత్రి:

వెనిజువెలా దేశాన్ని వరుసగా రెండు భూకంపాలు వణికించాయి. ఈ ప్రకృతి విపత్తు తీవ్రత ధాటికి దేశ రాజధానిలో భారీ నష్టం వాటిల్లింది. పలు బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. శిథిలాల కింద ప్రజలు చిక్కుకుపోయి ఉండొచ్చని, దీంతో భారీ సంఖ్యలో ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

భూకంపాల తర్వాత మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకు ఉండవచ్చని యూఎస్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అయితే ప్రస్తుతానికి వెనిజువెలా ప్రభుత్వం అధికారిక మరణాల సంఖ్యను ప్రకటించలేదు.

ఇళ్లను వదిలి బయటకు రావాలని ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం సూచించింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో గ్యాస్, ఇంధన సరఫరాలను నిలిపివేసినట్లు తెలిపింది. భవనాలు మరింతగా దెబ్బతినకుండా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. జూన్ 24 జాతీయ సెలవు దినం కావడంతో ఎక్కువ మంది ప్రజలు ఇళ్లలోనే ఉండటం వల్ల ప్రాణనష్టం పెరిగి ఉండొచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. రెండు భారీ భూకంపాల అనంతరం దాదాపు 20 వరకు అనంతర ప్రకంపనలు నమోదయ్యాయి. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

# గోడౌన్ కూలిన ఘటనలో 8కి చేరిన మృతుల సంఖ్య

## కొనసాగుతున్న సహాయక చర్యలు.. సీఎం పర్యవేక్షణ



కోల్‌కతా, నేటిధాత్రి:

మహానగరంలోని తరతల ప్రాంతంలో గోడౌన్ కుప్పకూలిన సంఘటనలో మరణించిన వారి సంఖ్య 8కి పెరిగింది. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించామని అధికారులు వివరించారు. మరో 18 మంది గోడౌన్ శిథిలాల కింద చిక్కుకున్నారని తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో గోడౌన్‌లో 60 మంది వరకు కార్మికులు ఉన్నారని వివరించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, భారత ఆర్మీ, నగర పోలీసులతో పాటు స్థానికుల సహకారంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే.. మంత్రులతో కలిసి సీఎం సువెందు అధికారి ఘటన స్థలానికి చేరుకున్నారు. స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరోవైపు బాధితుల కుటుంబ సభ్యుల కోసం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూం.. 8697981070, 033 22143526, 033 22535185 నెంబర్లను విడుదల చేసింది. బుధవారం సాయంత్రం ఈ గోడౌన్ కూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జరిగిన వెంటనే ఐదుగురు కార్మికులు మరణించగా.. 20 మంది తీవ్రంగా గాయపడిన విషయం విదితమే.

# వరుస భూకంపాలను 'ఎర్త్‌క్వేక్ డబ్లెట్' అంటారు



- ఒకే రోజు పలు దేశాల్లో ప్రకంపనలు
- కాలిఫోర్నియా, జపాన్, పుల్వామాలోనూ భూమి కంపించింది

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

చాలా తక్కువ వ్యవధిలో దాదాపు ఒకే తీవ్రతతో రెండు భారీ భూకంపాలు ఒకే ప్రాంతంలో సంభవించడాన్ని 'ఎర్త్‌క్వేక్ డబ్లెట్' అని పిలుస్తారు. వెనిజువెలాలో 39 సెకన్ల వ్యవధిలో 7.2, 7.5 తీవ్రతలతో వచ్చిన భూకంపాలను శాస్త్రవేత్తలు ఈ కోవలోకి చేర్చుతున్నారు.

అదే సమయంలో అమెరికాలోని కాలిఫోర్నియా, జపాన్, కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు నమోదయ్యాయి. అయితే వీటి మధ్య ప్రత్యక్ష సంబంధం లేదని భూకంప శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. వేర్వేరు టెక్టానిక్ ఫలకాల వద్ద, వేర్వేరు భౌగోళిక పరిస్థితుల్లో ఇవి సంభవించాయని చెబుతున్నారు.

భూకంపాలు అనేవి భూగర్భంలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన ఒత్తిళ్లు ఒక్కసారిగా విడుదల కావడం వల్ల సంభవిస్తాయి. అవి ఎప్పుడు వస్తాయో ఖచ్చితంగా చెప్పడం ఇప్పటికీ శాస్త్రవేత్తలకు సవాలుగానే ఉంది. అయితే ఒకే ప్రాంతంలో తక్కువ వ్యవధిలో రెండు భారీ భూకంపాలు సంభవించడం మాత్రం అరుదైన సంఘటనగా పరిగణించబడుతుంది.

# 40వ బూత్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని 40వ బూత్ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం(ఎస్ఐఆర్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఎంఆర్వో తోట విజయలక్ష్మి హాజరై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అధికారి ఎస్డీ షకీర్,బూత్ లెవెల్ అధికారి అల్లం సాంబయ్య ఓటర్ల వివరాలను పరిశీలించారు.ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు,తొలగింపులకు సంబంధించిన ఫారం-6,ఫారం7,ఫారం8 దరఖాస్తులను అక్కడికక్కడే స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ బీఎల్ఏ ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్ పాల్గొని ఓటర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన వారు,ఓటరు జాబితాలో పేరు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఆర్వో తోట విజయలక్ష్మి సూచించారు.

# హలో ఉపసర్పంచ్.. చలో హైదరాబాద్



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోహలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమానికి మండలంలోని ఉప సర్పంచ్ లు గురువారం తెల్లవారు జామున 5:30 గంటలకు కూడలి వద్ద ఏకమై ఉప సర్పంచ్‌లు అక్కడి నుంచి ఐక్యంగా హైదరాబాద్‌కు బయలుదేరారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనం, ప్రత్యేక అధికారాలు కల్పించడం, ఉపసర్పంచ్ చెక్ పవర్ పై వస్తున్న వార్తలను తక్షణమే ఖండించాలని తదితర ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.మా హక్కుల కోసం మేమంతా ఒక్కటయ్యాం. మండలం నుంచి మేఘంలా కదిలి వస్తున్నాం అని ఉప సర్పంచ్‌లు నినదించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా గౌరవ అధ్య క్షులు మస్కి కుమారస్వామి మండల ఉప సర్పంచ్ ల ఫోరం కమిటీ సభ్యులు తుడుం రాజు , దాసరి లక్ష్మా రెడ్డి, సంఘాల బిక్షపతి, రావుల శ్రీనివాస్, ముస్కు రాజేందర్ రెడ్డి, ఒంటెల లావణ్య కరుణాకర్, గడ్డం రాజు, మాలోత్ భాస్కర్, బానోతు సుమన్, తౌటం చరణ్, దైనంపెల్లి సుమన్, లక్ష్మణరావు, సాయి,తిరుపతి రెడ్డి, ఐలయ్య, శ్రీనివాస్, రాజ్ కుమార్,భాస్కర్, సాదు రజి త శ్రీనివాస్, హేమ నాయక్, చంద్రమౌళి, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతుబంధు నిధుల విడుదలలో జాప్యం తగదు..



**జహీరాబాద్, నేటిధాత్రి:** రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతుబంధు నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యంపై ఝరాసంగం మండల జీర్లపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు నూతన సర్పంచ్ అమరేశ్వరి శివమణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఖరీఫ్ సాగు పనులు ప్రారంభించిన ప్పటికీ ఇప్పటికీ రైతుబంధు నిధులు వారి ఖాతాల్లో జమ కాక పోవడం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నా రు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు నిధులను ప్రతీ సీజను సమయానికి రైతుల ఖాతాల్లో జమ చేసి రైతులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని, రైతుబంధు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతుబంధు నిధుల విడుదలలో జాప్యం చేయడం వల్ల రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ రైతుల కోసం చేసిన సేవలను

# కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



## మొగుళ్ళపల్లిలో సందడిగా పెళ్లి వేడుక బీఆర్ఎస్ శ్రేణుల హాజరు...



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన వివాహ వేడుక స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శనిగరపు పోచమ్మ – రాజయ్య దంపతుల కుమారుడు, కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాస్ వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ మండపానికి చేరుకున్న గండ్రను యువసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. నూతన వధూవరులకు ఆశీర్వచనం వేదికపైకి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నూతన వధూవరులు శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించారు. అక్షింతలు వేసి, శు భాకాంక్షలు తెలిపారు. "శ్రీనివాస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే యువనాయకుడు. అతని వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలి" అని గండ్ర ఆకాంక్షించారు. అనంతరం వరుడి తల్లిదండ్రులు శనిగరపు పోచమ్మ, రాజయ్యతో కలిసి గండ్ర కొద్దిసేపు ముచ్చటించారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.యువసేన శ్రేణుల సందడి కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడి వివాహం కావడంతో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి యువసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే రాకతో కళ్యాణ మండపం వద్ద కోలాహలం నెలకొంది. కార్యకర్తల్లో జోష్ మాజీ ఎమ్మెల్యే స్వయంగా తమ నాయకుడి పెళ్లికి రావడంతో కేటీఆర్ యువసేన శ్రేణుల్లో కొత్త జోష్ కనిపించింది. "మా అధ్యక్షుడి శుభకార్యానికి పెద్దాయన రావడం చాలా సంతోషంగా ఉంది. ఇది మా అందరికీ గౌరవం" అని యువసేన నాయకులు పేర్కొన్నారు. ఈ వివాహ వేడుకల్లో మొగుళ్ళపల్లి మండల బి ఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి పర్లపెల్లి సర్పంచ్ జోరుక సదయ్య టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చదువు అన్నారెడ్డి కొడారి రమేష్ పడిదల జగ్గారావు బత్తిని నరహరి దేవునూరి కుమార్ లాడే రాజు చిలకమారి శ్రీనివాస్ ముడుపు రవీందర్ చెక్క శ్రీధర్ కార్యకర్తలుపాల్గొన్నారు


# వడలో బల్లి కలకలం..



## టిఫిన్ సెంటర్‌కు రూ.10 వేల జరిమానా.. వారం రోజుల సీజ్....నిత్యం తనిఖీలు అవసరం..



**కాశీబుగ్గ, నేటిధాత్రి:** వరంగల్ కాశీబుగ్గలోని అన్నపూర్ణ టిఫిన్ సెంటర్‌లో వడలో చనిపోయిన బల్లి కనిపించిన ఘటన కలకలం రేపింది. ఉదయం టిఫిన్ చేసేందుకు వచ్చిన ఓ వినియోగదారుడు వడ ఆర్డర్ చేయగా, తింటున్న సమయంలో వడలో బల్లి శరీరం కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. దీంతో బాధితుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక ఆధ్వర్యంలో అధికారులు టిఫిన్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో పరిశుభ్రత లోపాలు, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించడంతో యాజమాన్యంపై రూ.10 వేల జరిమానా విధించారు. అలాగే హోటల్‌ను వారం రోజుల పాటు సీజ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన మరమ్మతులు, పరిశుభ్రత చర్యలు పూర్తి చేసిన తర్వాత మాత్రమే తిరిగి కార్యకలాపాలు ప్రారంభించాలని స్పష్టం చేశారు.తనిఖీల సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కూడా హోటల్‌ను పరిశీలించారు. హోటల్ పరిసరాల్లో డ్రైనేజీ





వ్యవస్థ సక్రమంగా లేదని గుర్తించిన అధికారులు, వెంటనే డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవాలని యాజమాన్యానికి సూచించారు. ప్రజారోగ్యానికి భంగం కలగకుండా అన్ని ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక మాట్లాడుతూ.. బజ్జీల బండ్ల నుంచి టిఫిన్ సెంటర్లు, హోటళ్ల వరకు ఆహార పదార్థాల తయారీలో నాణ్యమైన నూనె మాత్రమే వినియోగించాలని సూచించారు. ఒకసారి ఉపయోగించిన నూనెను తిరిగి వాడటం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.తనిఖీల అనంతరం స్థానిక ప్రజలకు ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫుడ్ స్టాళ్లలో నాణ్యతా లోపాలు లేదా పరిశుభ్రత సమస్యలు కనిపిస్తే నేరుగా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది నరేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



**నిత్య తనిఖీలు అవసరం....** హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, బార్‌లకు అనుబంధంగా ఉన్న ఫుడ్ అవుట్‌లెట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఏదైనా ఘటన జరిగిన తర్వాత మాత్రమే వచ్చి జరిమానాలు విధించడం కాకుండా, రోజువారీ లేదా నిర్దిష్ట వ్యవధిలో తనిఖీలు చేపడితే ఆహార నాణ్యత మెరుగుపడుతుందని అభిప్రాయపడుతున్నారు. వరంగల్ నగరంలో ఫుడ్ సేఫ్టీ శాఖ తనిఖీలు ఎప్పుడు జరిగాయో కూడా చాలామందికి తెలియదని, ప్రజారోగ్య పరిరక్షణ కోసం తనిఖీలను మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరుతున్నారు.

# ఓటర్ జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించాలి


## ఎస్ఐఅర్ ప్రక్రియ కోసం ఓటర్లకు మరింత సమయం పొడిగించాలి...బిఎల్ఓ లు ఇంటింటికి తిరిగి వివరించాలి : బిఅర్ఎస్ నాయకులు షైక్ సోహైల్...




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్. ఎస్ఐఅర్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, అర్హులకు ఓటరు జాబితాలో పేరు ఉండే విధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు చొరవ చూపాలని ఝరాసంగం మండల బిఅర్ఎస్ నాయకులు షైక్ సోహైల్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్ సీవ్ రివిజన్ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఓటరును సమగ్రంగా విచారించి జాబితాలో పేరును ఫైనలైజ్ చెయ్యాలని, ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో బూత్ లెవల్ స్థాయి అధికారులు మరణించిన వారి ఓట్లను ఎప్పటికప్పుడు తొలగిస్తారని, నూతనంగా 18 సం రాలు నిండిన వారికీ ఫారం 6 ద్వారా నూతన జాబితాలో చేర్చుతారని, 2002 సం రంలో ఓటు హక్కు ఉన్నవారికి నేరుగా జాబితాలో చేర్చుతారని, అనంతరం నమోదైన ఓటర్లు తమ కుటుంబికుల ఐడి కార్డును ఎస్ఐఅర్ ఫారంలో వారి నెంబరును నమోదు చేసి సంబంధిత అధికారులకు ఇవ్వాలని, ఎస్ఐఅర్ ప్రక్రియను అధికారులు హడావిడిగా కాకుండా దీనికోసం మరింత సమయం ఇవ్వాలని షైక్ సోహైల్ కోరారు.

# ఆల్గోల్లో అక్రమంగా "ఎస్ ఎస్ వి" ఇన్ఫ్రా యూనిట్..

## గ్రామ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం చేస్తున్నారా.....?అనుమతులు లేకుండానే నిర్వహణ...టీఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి జ్యోతి పందాల్...





**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని అల్గోల్ గ్రామంలో "ఎస్ ఎస్ వి" ఇన్ఫ్రా పేరుతో నిర్వహిస్తున్న కాంక్రీట్, సిమెంట్ మిక్సింగ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ గ్రామ ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి




మెదక్ జిల్లా ఇన్చార్జి జ్యోతి పందాల్ ఆరోపించారు. గ్రామ మధ్యలో ఇటువంటి పరిశ్రమను ఏర్పాటు చేయడం వల్ల వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి పందాల్ మాట్లాడుతూ, కాంక్రీట్, సిమెంట్ మిక్సింగ్ యూనిట్ల నుంచి వెలువడే సిమెంట్ ధూళి, ఇసుక కణాలు గ్రామంలోని ఇళ్లలోకి చేరుతున్నాయని, ప్రజలు వండుకునే ఆహార పదార్థాల పై కూడా ఈ ధూళి పేరుకుపోతుందని ఆరోపించారు. దీంతో గ్రామస్తులు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, యూనిట్లో భారీ యంత్రాలు రాత్రి వేళల్లో పనిచేయడం వల్ల భయంకరమైన శబ్దాలు వస్తున్నాయని, గ్రామ ప్రజలు నిద్రలేమి, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోకుండా యూనిట్ నిర్వహించడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. పరిశ్రమ నిర్వహణకు సంబంధించి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నుంచి అవసరమైన అనుమతులు తీసుకోలేదని ఆరోపించిన జ్యోతి పందాల్, ఈఅంశంపై కాలుష్య నియంత్రణ మండలి ఇప్పటికే షోరాజ్ నోటీసులు జారీ చేసిందని చెప్పారు. అయినప్పటికీ యాజమాన్యం నుంచి సరైన సమాధానం రాలేదని, ఇటీవల నిర్వహించిన టాస్క్ ఫోర్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి కూడా స్పందన లేదని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఈ యూనిట్ను వెంటనే ఆల్గోల్ గ్రామం నుంచి తరలించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు చేపట్టి యూనిట్ను మూసివేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జ్యోతి పందాల్ స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ యూనిట్కు మద్దతు ఇస్తున్న రాజకీయ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలని, లేకపోతే వారి పేర్లను కూడా బహిరంగంగా వెల్లడిస్తానని హెచ్చరించారు.

# దేశాయిపేటలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రారంభం



**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్ నగరంలోని దేశాయిపేటలో ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం (SIR)ను వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వంశీ, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో జూన్ 25 నుంచి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యార్థుల సమస్యలపై కేంద్రం నిర్లక్ష్యం..


## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి....కాంగ్రెస్ పార్టీ యువ సీనియర్ నాయకులు డప్పుర్ సంగమేశ్వర్...



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల కొల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ సీనియర్ నాయకులు డప్పుర్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విద్యార్థుల సమస్యలు, దేశ విద్యా వ్యవస్థలో నెలకొన్న లోపాలపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ఈ సందర్భంగా డప్పుర్ సంగమేశ్వర్ మాట్లాడుతూ.. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో విద్యార్థుల సమస్య ఒకటని పేర్కొన్నారు. కోటాలో జరుగుతున్న వరుస ఘటనల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు.దేశవ్యాప్తంగా పెరుగుతున్న నిరుద్యోగం, పోటీ పరీక్షల్లో అవకతవకలు, విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడి వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు.నీట్ పరీక్ష వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పేపర్ లీకేజీ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయడంలో విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరారు.కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, ఫీజుల పేరుతో విద్యార్థుల కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని అన్నారు. యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# జూన్ 29న వరంగల్ లో పార్టీ ఏకీకరణ నిర్మాణ రాష్ట్ర సదస్సు

## ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి...



**నర్సంపేట, నేటిధాత్రి:** పార్టీలో తలెత్తిన కొన్ని విభేదాలతో విడివిడిగా వేరు వేరు కమిటీలు గా వ్యవహరిస్తూ నడుస్తున్న ఎంసిపిఐ(యు) ఐక్యంగా ముందుకు సాగేందుకు కృషి చేస్తున్నదని ఈ క్రమంలో రాష్ట్రంలో పార్టీ ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ రాష్ట్ర సదస్సును జూన్ 29న వరంగల్ నగరంలో జరపనున్నట్లు ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. కమ్యూనిస్టుల ఐక్యతకు ఎం సి పి ఐ (యు) నిరంతరం కృషి చేస్తుందని ఆ దిశలో ఇతర కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని అన్నారు.ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం సరైన దిశలో పనిచేయాల్సిన కమ్యూనిస్టులు వివిధ కారణాలతో దారులు చీలి పోరాడుతున్నారని ఈ క్రమంలో పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదులు పై చేయి సాధించి దోపిడిని విస్తృతం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టుల ఐక్యతకు ఎంసిపిఐ(యు) కట్టుబడి కృషి చేస్తుందని అందులో భాగంగా అంతర్గత విభేదాలతో పార్టీలోనే దూరంగా ఉంటున్న వారిని ఐక్యం చేసే దిశలో చర్చించి దేశ స్థాయిలో ఐక్యమైనట్లు ఆ క్రమంలోనే రాష్ట్రంలో సైతం ఏకీకరణ అయ్యేవిధంగా రాష్ట్ర నిర్మాణం సదస్సును జూన్ 29న వరంగల్ నగరంలోని అల్పాహారం కన్వెన్షన్ హాల్ లో ఉదయం 10 గం లకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జిల్లా కమిటీ సభ్యులు ప్రతినిధులుగా హాజరవుతున్నారని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆశయ సాధనలో వివిధ కమ్యూనిస్టు పార్టీలతో ఐక్యత చర్చలు సైతం కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్ర సదస్సులో కార్యచరణ రూపొందిస్తామని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ జాతీయ నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి మోర్తాల చందర్ రావు గోనె కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,కన్నం వెంకన్న మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, నర్ర ప్రతాప్ కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, నీల రవి, మాస్ సావిత్రి,మాలోతు రాజేష్ నాయక్,నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ,సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నాయకులు ముక్కెర రామస్వామి, బాషిపాక రమేష్, అప్పనపురి నరసయ్య, మాలి ప్రభాకర్, మహమ్మద్ హుస్సేన్, మంద భద్రయ్య, కూసం బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్‌లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ (SIR)-2026 ప్రారంభం



**వరంగల్, నేటిధాత్రి:** ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ (ు×=)-2026 కార్యక్రమాన్ని తహసీల్దార్ ఇక్బాల్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను 100 శాతం స్వచ్ఛంగా, దోషరహితంగా రూపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఫోటోలు, ఇతర వివరాల సవరణ చేపడతారని వివరించారు. 2026 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఇక్బాల్ సూచించారు. ప్రజలంతా బీఎల్‌వోలకు సహకరించి సరైన సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఈఆర్ఓ, ఆర్డీవో



**శాయంపేట, నేటిధాత్రి:** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్ ఈఎఫ్ పంపిణీ ప్రక్రియను ఎన్నికల నమోదు అధికారి ఈఆర్ ఓ ఆర్డీవో భూపాలపల్లి హరికృష్ణ సహాయ ఎన్నికల నమోదు అధికారి ఏఈఆర్ వో తహ సీల్దార్ ప్రవీణ్ కుమార్ కలిసి గురువారం మండలంలోని కొప్పుల, గంగిరేనిగూడెం, వసంతాపూర్, ప్రగతి సింగా రం తదితర గ్రామాలలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో మాట్లాడుతూ ఎన్యూమ రేషన్ ఫారమ్‌ల పంపిణీ సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లకు ఫారమ్ నింపే విధానాన్ని పూర్తిగా వివరించి, ముఖ్యం గా వృద్ధులు మరియు అవగాహన అవసరము కాబట్టి వారికి సహాయం అందించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా మిగిలి పోకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గద ర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ పాలన అధికారులు జిపిఓలు బీఎల్ఓలు, బీఎల్ఓ సూప ర్వైజర్లు పాల్గొన్నారు.

# గల్ఫ్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## స్థానిక సీఐ రవీందర్ చేతుల మీదుగా డిపాజిట్ పత్రం అందజేత.



**చందుర్తి, నేటిధాత్రి:** ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పులి బాలేశం గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో గల్ఫ్ లో మరణించాడు వారి కుటుంబానికి అండగా మేమున్నామంటూ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన గ్రామస్తులు "మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ- దుబాయ్ వాట్సప్ గ్రూపు" గా తయారై తమవంతుగా చందాలు వసూలు చేసి మృతుడి కుటుంబానికి అండగా నిలువాలనే సంకల్పంతో రూపాయలు 1,10,000=00 (ఒక లక్ష పదివేల రూపాయలు) నగదును మృతిని భార్య పేరు మీద బ్యాంకులో జమ చేసి గ్రామంలోని యూనియన్ బ్యాంకు లో ఫిక్స్ డిపాజిట్ చేసి మృతుడి భార్య పుష్పలకు ధ్రువపత్రాలను చందుర్తి సిఐ రవీందర్, చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ.... కష్టాల్లో ఉన్న వారికి మేమున్నాం అంటూ సహాయం చేస్తున్న గ్రామ అభివృద్ధి కమిటీ - దుబాయ్ గ్రూపు సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాందాల శారద- అబ్రహం, ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్ వార్డ్ సభ్యులు పిట్ల మనోహర్, తూం గణేష్, దుబాయ్ సభ్యులు లోక నర్సయ్య, పులి భాస్కర్, శిర్రం రాజు, గ్రామస్తులు కొడగంటి గంగాధర్, లోకోజి సతీష్ కుమార్, తూం దేవేంద్రం, పత్తిపాక మహేష్ , శ్రీనివాస్ ,రాజేశం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కోసం సంతకాల సేకరణ

## "డ్రగ్స్ ఫ్రీ సిరిసిల్ల కోసం యువతముందుకు రావాలి'..డిప్యూటీ సూపరెండెంట్ ఆఫ్‌పోలీస్‌కె.నాగేంద్రచారి.




**సిరిసిల్ల, నేటిధాత్రి:** ప్రపంచ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద "మన ఊరు నుండి డ్రగ్స్‌ను తరిమికొడదాం" అనే నినాదంతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కోసం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ కె. నాగేంద్రచారి మాట్లాడుతూ, "డ్రగ్స్ ఫ్రీ సిరిసిల్ల" లక్ష్యంగా యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబాలకు, సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆయన అన్నారు. సరదా, ఒత్తిడి, చెడు స్నేహాలు, తప్పుదారి పట్టించే అలవాట్లు యువతను డ్రగ్స్ వైపు నెడుతున్నాయని, అలాంటి పరిస్థితులను ముందుగానే గుర్తించి వారిని సరైన దిశగా నడిపించడం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజంలోని బాధ్యతగల ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల మానసిక ఆరోగ్య సమస్యలు, శారీరక దుష్ప్రభావాలు, ఆర్థిక నష్టాలు, నేరప్రవృత్తులు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం కేవలం పోలీసుల చర్యలు మాత్రమే కాకుండా ప్రజల సహకారం, నిరంతర అవగాహన, యువతలో సానుకూల జీవన విలువలు పెంపొందించడం చాలా అవసరమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సిగ్నేచర్ క్యాంప్ లో యువత, విద్యార్థులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ మద్దతు తెలిపారు. హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో మాదక ద్రవ్యాలపై మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ కె. పున్నంచందర్, మున్సిపల్ కౌన్సిలర్ బుర్ర నారాయణ గౌడ్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, అడ్వకేట్ దాసరి తిరుమల, సంస్థ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ లక్ష్మణ్ గారి కృషి

## జగద్గిరిగుట్ట డివిజన్ లబ్ధిదారునికి రూ. 1.10 లక్షల ఎల్వోసీ పత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** ప్రజా ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ. వివేకానంద్ నిరంతరం శ్రమిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనియాడారు. చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్వోసీ పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. 126 - జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్పకు చెందిన కె. సుజాతమ్మ భర్త కె. మాధవ స్వామి కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తక్షణమే స్పందించి, బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 1,10,000/- (లక్ష పదివేలు) విలువ గల ఎల్వోసీ పత్రాన్ని మంజూరు చేయించారు. ఈ రోజు చింతల్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కలిసి బాధిత కుటుంబ సభ్యులకు ఈ ఎల్వోసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పేద ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం అనునిత్యం ఆలోచించి, అండగా నిలిచే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అని కొనియాడారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ముఖ్య నాయకులు బాబు గౌడ్, నర్సింహా రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణంలో టాస్క్ ఫోర్స్. మరియు పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా ఫర్టిలైజర్ దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు స్టాక్ బోర్డులు ఇన్వాయిసులు. విత్తనాలకు. సంబంధించి ఎక్స్పైరీ డేట్లు చెక్ చేస్తూ. దుకాణాలలో దుకాణదారులు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ తెలియపరిచే విధంగా చూసుకోవాలని. స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని. వ్యవసాయ శీ కు సంబంధించిన అన్ని వివరాలు ఎప్పటికప్పుడు.రైతులకు. సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని. ఎటువంటి అవకతవకలు లేకుండా ఉండాలని. రైతులకు విత్తనాలు వ్యవసాయం సంబంధించిన. యూరియా కానీ ఇతర సంబంధిత వస్తువులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని. తెలియజేశారు. ఇట్టి తనిఖీల కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె. సంజీవ్. సిబ్బంది తంగళ్ళపల్లి మండల ఎస్సై ఉపేంద్ర చారి. పోలీసులు సంబంధిత అధికారులు దుకాణదారులు తదితరులు ఉన్నారు.

# ఈ ప్రాంత వాహనాలకు ఇంధన కొరత లేనట్టే

## ఇక అందుబాటులోనే ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్....



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం గూడూరు రెండు మండలాల మధ్య ఉండే గ్రామీణ ప్రజలకు ఈ పెట్రోల్ పంప్ అత్యంత ప్రయోజనకరం. ఉప్పరపల్లి అర్పణ పల్లి కాట్రపల్లి తీగల వేణి ప్రాంత ప్రజలకు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ఈ మధ్యనే ప్రారంభం చేయడం జరిగింది. ఈ ప్రాంత వాహనదారులకు శుభవార్త అని చెప్పాలి ఇటు గ్రామీణ ప్రాంత ప్రజలు పెట్రోల్ డీజిల్ కొరకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈనాడు ఆ ఇబ్బందులు ఎదుర్కోనవసరం లేకుండా ఇండియన్ ఆయిల్ వారు అర్పణ పెల్లి ఉప్పరపల్లి మధ్య పెట్రోల్ పంపులు అందుబాటులోకి తీసుకొని రావడం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం కేసముద్రం పెట్రోల్ పంపులలో పెట్రోల్ కొరత ఏర్పడి బ్లాక్ మార్కెట్లో పెట్రోల్ డీజిల్ అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేశామని అత్యవసర సమయంలో ఇంధనం కొరకు కిరాణా షాపులలో పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేస్తున్నారని కిరాణా షాపులలో వారు కూడా అధిక ధరలకు పెట్రోల్ నాణ్యత లోపం ఉన్నప్పటికీ గత్యంతరం లేక కొనుక్కున్నామని ఇప్పుడు ఆ అవసరం లేకుండా మా గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు.



**సమయం, ఖర్చు ఆదా:** ఇంధనం కోసం కిలోమీటర్లు ప్రయాణించే శ్రమ తప్పి, డబ్బు మరియు సమయం ఆదా అవుతుందని వ్యవసాయానికి వేలు రైతులకు వ్యవసాయానికి ట్రాక్టర్లకు వేలు జరుగుతుందని,

**అత్యవసర సేవలు:** అర్ధరాత్రి వేళల్లో మెడికల్ ఎమర్జెన్సీ వచ్చినా వాహనాలకు ఇంధన కొరత లేకుండా ప్రయాణించవచ్చు.

**స్థానిక ఉపాధి:** ఈ పంప్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభించడంతో పాటు, చుట్టుపక్కల చిన్న వ్యాపారాలు (టిఫిన్ సెంటర్లు, పంచర్ షాపులు) వృద్ధి చెందుతాయి. రెండు మండలాల సరిహద్దుల్లోని మారుమూల గ్రామ ప్రజలు ఈ కొత్త పెట్రోల్ పంప్ ఏర్పాటుకు మరియు నిర్వహణకు వివిధ రూపాల్లో సహకరిస్తున్నారని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపులో నిరంతరం వాహనదారులకు సేవలు అందిస్తూ ఎలాంటి సమయాల్లోనైనా పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం డీజిల్ పెట్రోల్ అందుబాటులో ఉండేలా చూసుకుంటామని నిర్వాహకులు మౌనిక తెలిపారు. రహదారి పక్కన అనువైన సొంత భూములను లీజుకు ఇవ్వడం ద్వారా పంప్ ఏర్పాటుకు సహకరించారని.

**కార్మిక శక్తి:** నిర్మాణ పనుల నుండి రోజువారీ పంప్ నిర్వహణ (ఫ్యూయల్ ఫిల్లింగ్, సెక్యూరిటీ) వరకు స్థానిక యువతే ఉపాధిగా భావించి బాధ్యతలు తీసుకుంటున్నారు. మారుమూల ప్రాంతం కావడంతో రాత్రి వేళల్లో కూడా పంప్‌కు రక్షణగా ఉ ంటూ, స్థానిక రవాణా ఇబ్బందులను అధిగమించడానికి దీన్ని ఒక సామాజిక ఆస్తిగా చూసుకుంటున్నారని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నిర్వాహకులు మౌనిక తెలిపారు.

# నేషనల్ డి వార్మింగ్ డే పై అవగాహన కార్యక్రమం.



**చిట్యాల, నేటిధాత్రి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రోజున ఒడి తల పిహెచ్సి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో నేషనల్ ఇమినైజేషన్ మరియు నేషనల్ డి వార్మింగ్ డే కార్యక్రమంపై అవగాహన నిర్వహించడం జరిగింది అని తెలిపినారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, ట్రైనింగ్ కలెక్టర్, ఆశా కార్యకర్తలు, ఎంపీఈవోలు అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతన ఇంద్ర మహిళ గృహప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బొమ్మెన పద్మ మల్లేష్ దంపతులు గృహప్రవేశం చేయగా. ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథులుగా తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీ రాజం. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. హాజరై వారి చేతుల మీదుగా గృహప్రవేశం చేయించారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ పథకం ఒకటని అందులో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ. గృహాలు ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్రంలో ఇల్లు లేక నిరుపేదలు ఉండకూడదని ఏకైక లక్ష్యంతో ఇందిరమ్మ గృహ పథకం ద్వారా నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ. ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఇందుకు నిదర్శనమే ఇందిరమ్మ ఇండ్లు అన్ని వర్గాల ప్రజలకు అందిస్తుందని ప్రజలకు అండగా ఉండడమే కాకుండా చేయూతనిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి పొలాలు అందించడం జరుగుతుందని ప్రజాపాలనలో అందరికీ న్యాయం జరుగుతుందని. ఇందులో గృహ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పెద్దలకు మంత్రులకు నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా లబ్ధిదారులు నాయకులకు ప్రభుత్వ అధికారులకు శాలువాలతో సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మి రాజశీ. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాపల్లి ఆనందం. వార్డు సభ్యులు రెడ్డి కీర్తన. అడ్డగట్ల స్రవంతి. సద్ద రోజా. గజ బీంకర్ సంతోష్. జిందం సంతోష్. యూత్ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్. నాయకుడు రెడ్డి పరుశరాములు. పయ్యావుల శ్రీనివాస్. రమేష్. ప్రవీణ్. ప్రభుత్వ అధికారులు. గ్రామ సెక్రెటరీ సమీర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్



**నడికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రంలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల. మలహల్ రావు పాలకవర్గం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ల. నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నార్కోటిక్ జాగిలాల సహాయంతో తనిఖీలు



## గంజాయి సరఫరా, వినియోగ నిర్మూలనే లక్ష్యంగా నార్కోటిక్ జాగిలాలతో విస్తృత తనిఖీలు

**సిరిసిల్ల, నేటిధాత్రి:** యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలో ఈరోజు నార్కోటిక్ డాగ్ సహాయంతో కిరాణా దుకాణాలు, పాన్ షాప్‌లు, బస్టాండ్ , విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ....జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగా పాన్ షాప్‌లు, కిరాణా దుకాణాలు, బస్టాండ్‌లు వంటి ప్రజా రద్దీ ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలాల సహాయంతో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, వాటి దుష్పరిణామాలపై ప్రజలు, విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయండి. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

నేటిధాత్రి

# ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో

## నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలి...నులి పురుగుల మాత్రలు పకడ్బందీగా పంపిణీ చేయాలిహా....ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే నిర్వహించాలి....జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్....పల్స్ పోలియో, నులిపురుగుల మాత్రలు, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై హావైద్య ఆరోగ్య శాఖ వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం...పోస్టర్ల ఆవిష్కరణ....



**సిరిసిల్ల, నేటిధాత్రి:** ఈ నెల 28 నుంచి 30వ తేది వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. హాపల్స్ పోలియో, నులిపురుగుల మాత్రల పంపిణీ, సీజనల్ వ్యాధుల సన్నద్ధతపై వైద్య ఆరోగ్య శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీతో కలిసి డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. పల్స్ పోలియో పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్. అధికారులు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలు 41,147 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 393 వాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 38 సూపర్ వైజర్లను నియమించామని వెల్లడించారు. 15 మొబైల్ టీంలు ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీఓలు, మెడికల్ అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి తమ పరిధిలోని 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ వేయించాలని, ఈ విషయమై అన్ని విద్యాలయాలలో ప్రార్దన సమయంలో, నోటీసు బోర్డులో రాయించాలని, మహిళా సంఘాల సమావేశాల్లో దీనిపై చర్చించాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల పరిధిలో 0 నుంచి ఐదేండ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వాక్సిన్ అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల పరిధిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పిల్లలకు వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని స్పష్టం చేశారు.

**నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి....** జిల్లాలో ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1,33,695 మందికి జూలై (వచ్చే నెల) 13వ తేదీన వేస్తారని, అదే నెల 20వ తేదీ వరకు ఏడాది నుంచి 19 ఏండ్లలోపు వయసు వారికి అందేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని సూచించారు. లక్ష్యాన్ని పూర్తి చేసి.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

**వారంలో రెండు రోజులు డ్రై డేగా పాటించాలి....** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డెంగీ వ్యాప్తి చేసే దోమలు నిలువ ఉన్న మంచి నీటిలో పెరుగుతాయని తెలిపారు. వానాకాలం నేపథ్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అన్ని ఇండ్లలో పాత టైర్లు, కూలర్లు, ఇతర పాత్రలు, ఇంట్లో, ఇంటి ఆవరణలో నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు. నిలువ నీటిని తొలగించాలని తెలిపారు. ఫాగింగ్ యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేయించాలని, ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, దీంతో అన్ని వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, వైద్యులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాలలో ఉచిత పశువైద్య శిబిరం.



## ప్రారంభించిన సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్.

**గీసుకొండ, నేటిధాత్రి:** గీసుకొండ మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ, పీవీసీ కొమ్మాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత ముద్ద చర్మ వ్యాధి (లంపీ స్కిన్ డిసీజ్) నిరోధక టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్ శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యమున పశువుకు టీకా వేసే ప్రక్రియను పరిశీలించారు.

**పాడి రైతులకు అండగా ప్రభుత్వం సర్పంచ్ యమున....** ఈ సందర్భంగా సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పాడి పరిశ్రమ కీలక భూమిక పోషిస్తుందని, రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పశువులకు ప్రాణాంతకంగా మారుతున్న ముద్ద చర్మ వ్యాధి నిర్మూలనకు పశువైద్య శాఖ ఉచితంగా టీకాలు అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి ఉచిత వైద్య సదుపాయాలను, శిబిరాలను కొమ్మాల గ్రామ పరిధిలోని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని పశువులన్నింటికీ ముద్ద చర్మ వ్యాధి సోకకుండా ముందస్తుగా ఈ నిరోధక టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. టీకాలు వేయడంతో పాటు ప్రతి పశువు చెవికి తప్పనిసరిగా ట్యాగ్ వేసి, వాటి పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వ 'పశుధన్ పోర్టల్' లో ఆన్‌లైన్ చేస్తున్నామని వివరించారు. దీనివల్ల పశువుల ఆరోగ్య రికార్డులు భద్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ?ఈ శిబిరంలో మొత్తం 46 పశువులకు విజయవంతంగా టీకాలు వేసినట్లు డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. పశుగ్రాస కొరత, సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళీ క్రిష్ణ, పశువైద్య శాఖ సిబ్బంది కవికుమార్, సుమన్ జిత్కూర్, చందు, జితేందర్, గోపాలమిత్రులు ఇస్మాయిల్, రమేష్‌లతో పాటు గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం 50 ఏళ్ల క్లాస్‌మేట్స్



**నెక్కొండ, నేటిధాత్రి:** కాలం మారినా, జీవితాలు వేర్వేరు దారుల్లో సాగినా.. చిన్ననాటి స్నేహం మాత్రం చెదరదని మరోసారి నిరూపించారు నెక్కొండ ప్రభుత్వ పాఠశాలలో 1967-77 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు. నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన తమ సహాధ్యాయి కొత్త మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆ విషాదాన్ని తమ కుటుంబంలో జరిగిన నష్టంగా భావించిన క్లాస్‌మేట్స్ ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. మిత్రబృందం కలిసి రూ.25,000 ఆర్థిక సహాయాన్ని మోహన్ రెడ్డి కుమార్తెలకు అందించి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "అర్ధ శతాబ్దం గడిచినా మా స్నేహం చెక్కుచెదరలేదు. మోహన్ రెడ్డి మా మధ్య లేకపోవడం బాధాకరం. అయితే ఆయన కుటుంబానికి తోడుగా ఉండటం మా బాధ్యత" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి నవీన్ రావు, యసం కుమారస్వామి, దొనికెన రాజేందర్ గౌడ్, ఇనుగాల వెంకట్ రెడ్డి, గర్నెపెల్లి ప్రతాప్ రెడ్డి, గర్నెపెల్లి సమ్మిరెడ్డి, బొమ్మ దుర్గస్వామి, శారదా ఫోటో స్టూడియో వ్యవస్థాపకుడు, సీనియర్ ఫోటోగ్రాఫర్‌గా పలు తరాల యువతకు మార్గదర్శిగా నిలిచిన కుమార్ తదితరులు పాల్గొన్నారు. చిన్ననాటి బడి జ్ఞాపకాలు, మిత్రుడి పట్ల ప్రేమ, ఆ కుటుంబం పట్ల బాధ్యత.. ఇవన్నీ కలిసిన ఈ సంఘటన నేటి తరానికి స్నేహబంధం విలువను గుర్తుచేసే ఆదర్శంగా నిలిచింది.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రారంభంలి



**జహీరాబాద్, నేటిధాత్రి:** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పాల్గొన్నా మొగుడంపల్లి మాజీ మండల అధ్యక్షులు మహమ్మద్ మాక్సూద్ అహ్మద్

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు వివరాలను పరిశీలించుకుని, అవసరమైతే సవరణలు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం ఈ ఎస్ఐఆర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటును భద్రపరచుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును కాపాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. "మీ ఓటు -- మీ హక్కు, మీ భవిష్యత్తు. ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తమ ఓటును సురక్షితంగా ఉంచుకోండి" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ హామీ నిలబెట్టుకుంది ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం



## గృహప్రవేశంలో పాల్గొని లబ్ధిదారులను సత్కరించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్....

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోంది. అందులో భాగంగానే ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామంలో కొడిమాల ప్రగతి రాణి - అనిల్ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ "పేదల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్. ఇచ్చిన మాట తప్పని ప్రభుత్వం మాది. ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదనే సంకల్పంతో ఈ పథకాన్ని తీసుకొచ్చాం. గత ప్రభుత్వాలు పేదలను విస్మరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టింది. ఇది మా చిత్తశుద్ధికి, పేదల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం. రూ.5 లక్షల ఆర్థిక సాయంతో గౌరవప్రదమైన ఇంటిని నిర్మించి ఇస్తున్నాం." అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నిధులు జమ చేస్తున్నామని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఆనందం: లబ్ధిదారులు ప్రగతి రాణి - అనిల్ మాట్లాడుతూ, "మాకు సొంతిల్లు అనేది కల. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే సారు చొరవతో ఇవాళ ఆ కల నెరవేరింది. గుడిసెలో ఉన్న మాకు గౌరవంగా బతికే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే జీవితాంతం రుణపడి ఉంటాం" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో రంగాపురం సర్పంచ్ రేస్ మమత సంజీవ్ ఎంపీడీవో సురేందర్ గౌడ్ ఎమ్మార్వో సునీత చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైట్ చైర్మన్ మహ్మద్ రఫీ సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు మండల అధ్యక్షులు కుమార్ స్వామి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎపెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వివాహ మహోత్సవాలకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దుగ్గొండి మండలం నారాయణ తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోతు రామచంద్రనాయక్ కుమారుడు శ్రీకాంత్ -- శ్రీలత వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నర్సంపేట రూరల్ మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్ప నాగులు -- దేవేంద్ర దంపతుల కుమారుడు రజనీకాంత్ -- అనూష వివాహ మహోత్సవానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీలు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, వాంకుడోతు రాజన్న నాయక్ , మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏఈఓకు ఘనంగా వీడ్కోలు పలికిన గ్రామ సర్పంచ్, స్థానిక రైతులు




**కోదాడ, నేటిధాత్రి:** వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ సల్మా తన సేవలను పూర్తి తీసుకొని కోదాడ మండలం నుండి చిలుకూరు మండలానికి బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్తున్న సందర్భంగా గురువారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామ రైతు వేదికలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులు ఆమెకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. తన పదవీకాలంలో ఆమె రైతులకు ఎనలేని సేవలు అందించారని వ్యవసాయ సలహాలు, సూచనలు అందించడంలో ఎప్పుడు ముందు ఉండడంతో పాటు ప్రభుత్వ పథకాలను వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే రైతులకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా సక్రమంగా చేర్చడంలో ఆమె చూపిన చొరవకు సర్పంచ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, రావుల వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది రైతులు, పెద్దలు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

# హోంగార్డు రాజయ్య కుమార్తె వివాహం హాజరై వధూవరులను దీవించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా: చిట్యాల మండల పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మెట్టుపల్లి రాజయ్య - భారతి దంపతుల కుమార్తె రేవతి వివాహ మహోత్సవం గురువారం మొగులపల్లి సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. జూన్ 25వ తేదీ గురువారం ఉదయం 9:15 గంటలకు జరిగిన ఈ శుభకార్యంలో రేవతి - రాజేష్‌లు నూతన జీవితంలోకి అడుగుపెట్టారు. ఈ వివాహ వేడుకకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, "ప్రజలకు 24 గంటలు సేవలందిస్తున్న పోలీస్ శాఖలో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న రాజయ్య కుమార్తె పెళ్లికి రావడం ఆనందంగా ఉంది. నూతన దంపతులు పెద్దల ఆశీస్సులతో నిండు నూరేళు అన్యోన్యంగా, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి. పోలీసు కుటుంబాల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ మొగుళ్లపల్లి పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు మధుకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎల్ నీనో ముప్పు: త్వరగా చేతికొచ్చే పంట విత్తనాలు వాడాలి: శ్రీనివాస్ రెడ్డి

## పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ, నేటిధాత్రి:** ఎల్ నీనో ప్రభావంతో వర్ష భావం, కరువు పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉన్నందున రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గురువారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామ రైతు వేదికలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య లు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే ఎల్ నీనో కారణంగా రుతుపవనాలు బలహీనపడటం వర్షపాతం సాధారణంగా కంటే చాలా తక్కువ ఉన్నందుల తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే సన్నరకం విత్తనాలను సొసైటీ నందు కొనుగోలు చేసుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, రైతులు స్థానిక గ్రామస్తులు పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగంతో కుటుంబంపై తీవ్ర ప్రభావం

## మహిళా జైలు సూపరింటెండెంట్ స్రవంతి....మాదకద్రవ్యాలపై మహిళా ఖైదీలకు అవగాహన



**నర్సంపేట, నేటిధాత్రి:** మాదకద్రవ్యాల వినియోగంతో కుటుంబంపై తీవ్ర ప్రభావం చూపుతుందని నర్సంపేట మహిళా జైలు సూపరింటెండెంట్ స్రవంతి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట మహిళా జైలులో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జైలర్ స్రవంతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఖైదీలు, జైలు సిబ్బందితో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

**మాదకద్రవ్యాల నిరోధకం కోసం ప్రతిజ్ఞ...** మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తా, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని జైలు సూపరింటెండెంట్ స్రవంతి ఖైదీలతో ప్రతిజ్ఞ చేయించారు.

# నూతన దంపతులకు ఆశీస్సులు



## పట్టువస్త్రాలు బహుకరించిన చిలువేరు సమ్మిగౌడ్

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన గుద్దేటి బిక్షపతి నాలుగవ కుమార్తె వివాహ వేడుక పర్వతగిరి మండలం, అన్నారం (షరీఫ్ )గ్రామంలోని ఉమ్మగాని రవీందర్ ఫంక్షన్ హాల్‌లోఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రత్యేక ఆహ్వానం మేరకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి పట్టువస్త్రాలను బహుకరించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమ్మిగౌడ్ ఆత్మీయ ఆశీర్వాదాలు అందుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని వధూవరులు, గుద్దేటి బిక్షపతి కుటుంబ సభ్యులు తెలిపారు. వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మిగౌడ్ కి . గుద్దేటి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఫైనల్ టచ్‌లో సుజిత్ స్క్రిప్ట్ ..
### ఓజీ2లో హీరోయిన్‌గా కలువ కళ్ల సుందరి



స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్ కాంబినేషన్‌లో రూపొందిన OG సినిమా భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా ‘ OG-2’ తెరకెక్కబోతుందనే వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. మొదటి భాగం విడుదలైన కొద్ది రోజులకే సీక్వెల్‌పై చర్చలు మొదలుకావడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం OG-2 స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం చివరి దశలో ఉన్నాయని తెలుస్తోంది. దర్శకుడు సుజిత్ కథకు ఫైనల్ టచ్ ఇస్తున్నారని, త్వరలోనే ప్రీ–ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగం పుంజుకునే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. సీక్వెల్‌ను మొదటి భాగం కంటే మరింత భారీ స్థాయిలో, పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే, ‘ OG-2’లో పవన్ కళ్యాణ్ సరసన హీరోయిన్‌గా కాజల్ అగర్వాల్ నటించబోతున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో ‘సర్దార్ గబ్బర్ సింగ్’ చిత్రంలో పవన్‌తో కలిసి నటించిన కాజల్, మరోసారి ఈ కాంబినేషన్‌లో కనిపిస్తారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. కాజల్ లాంటి స్టార్ హీరోయిన్ సీక్వెల్‌లో భాగమైతే సినిమాకు మరింత క్రేజ్ పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు హీరోయిన్ ఎంపికపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మొదటి భాగంలో ప్రియాంక మోహన్ కీలక పాత్రలో కనిపించగా, రెండో భాగంలో కూడా ఆమె కొనసాగుతారా? లేక కొత్త హీరోయిన్ ఎంట్రీ ఇస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు.

కొంతమంది మాత్రం కాజల్ పేరు కేవలం సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న రూమర్ మాత్రమేనని, ప్రస్తుతం ప్రాజెక్ట్ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని చెబుతున్నారు. OG-2’ను మరింత స్టైలిష్‌గా, యాక్షన్ ఎలిమెంట్స్‌తో నిండిన భారీ సీక్వెల్‌గా రూపొందించాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. కథ, పాత్రలు, విజువల్స్ అన్నింటిలోనూ మొదటి భాగం కంటే మరింత స్థాయిని అందుకునేలా సుజిత్ ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. కాజల్ అగర్వాల్ నిజంగానే ‘హ+–2’లో భాగమవుతారా? లేక మేకర్స్ కొత్త హీరోయిన్‌ను ఎంపిక చేస్తారా? అన్నది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడే వరకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూడాల్సిందే.

## డిప్యూటీ సీఎం నుంచి గ్రీన్ సిగ్నల్..
## ‘ఓజీ 2’ అనౌన్స్‌మెంట్ వీడియో రిలీజ్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ‘ఓజీ’ బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా ‘ఓజీ 2’ రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. OGUniverse Begins అనే హ్యాష్‌ట్యాగ్‌తో వచ్చిన ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ‘గంభీర కథ సిద్ధమవుతోంది. తుపాను రావడానికి ముందు నిశ్శబ్దం ఉంటుంది’ అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ అప్‌డేట్ ఇచ్చారు. విడుదలైన వీడియోలో డైరెక్టర్ సుజీత్‌తో కలిసి పవన్ కళ్యాణ్ స్క్రిప్ట్ గురించి చర్చిస్తున్న విజువల్స్ ఉన్నాయి. చివర్లో పవన్ కళ్యాణ్ ‘నేను రెడీ’ అని చెప్పడం నెటిజన్లను, మెగా అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దీంతో ‘ఓజీ 2’ షూటింగ్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుందని స్పష్టమవుతోంది. మొదటి భాగానికి సంగీత దర్శకుడిగా పని చేసిన థమన్ ఎస్ ఈ సీక్వెల్‌కు కూడా మ్యూజిక్ అందించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. ‘ఓజీ’ మొదటి భాగంలో చూపించిన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ వరల్డ్‌ను ఈ సీక్వెల్‌లో మరింత పెద్ద స్థాయిలో, కొత్త కోణంలో చూపించనున్నారని టాక్. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, ‘ఓజీ 2’ కోసం డేట్స్ కేటాయించడంతో అభిమానుల్లో ఫుల్ జోష్ నెలకొంది.




## ‘వెల్కమ్ టు ది జంగిల్’కు 18 కట్స్




బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన భారీ మల్టీస్టారర్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘వెల్కమ్ టు ది జంగిల్’ విడుదలకు సిద్ధమవుతోంది. ‘వెల్కమ్’ ఫ్రాంచైజీలో భాగంగా వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా సినిమా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుని యూఏ సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అయితే సెన్సార్ క్లియరెన్స్‌కు ముందు చిత్రానికి పలు మార్పులు, కట్స్ సూచించబడినట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి మొత్తం 18 మార్పులను సూచించినట్లు తెలుస్తోంది. కొన్ని డైలాగ్‌లను సవరించడం, కొన్ని పదాలను మ్యూట్ చేయడం, కొన్ని ప్రస్తావనలను తొలగించడం వంటి మార్పులు చేసినట్లు సమాచారం.

సెన్సార్ బోర్డు సూచనల మేరకు చిత్ర బృందం అవసరమైన మార్పులు చేసి సినిమాను ఫైనల్ చేసింది. సెన్సార్ ఎడిట్స్‌లో భాగంగా కొన్ని గ్లామరస్ విజువల్స్‌ను కూడా తొలగించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హీరోయిన్లు దిశా పటాని, జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌లకు సంబంధించిన కొన్ని బికినీ షాట్స్, క్లోజ్‌అప్ విజువల్స్‌ను ట్రిమ్ చేసినట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో మద్యం సేవించడంకి సంబంధించిన సన్నివేశాల సమయంలో నిబంధనల ప్రకారం యాంటీ–ఆల్కహాల్ హెచ్చరికలను కూడా జోడించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 18 మార్పులు సూచించినప్పటికీ సినిమా నుంచి తొలగించిన మొత్తం నిడివి కేవలం 10 సెకన్లు మాత్రమేనని సమాచారం. చిన్నచిన్న సవరణలతోనే చిత్రానికి సెన్సార్ అనుమతి లభించింది.

సెన్సార్ అనంతరం ‘వెల్కమ్ టు ది జంగిల్’ ఫైనల్ రన్‌టైమ్ 165 నిమిషాలుగా, అంటే 2 గంటల 45 నిమిషాలుగా ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది విడుదల కానున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్లలో ఇది అత్యంత సుదీర్ఘ చిత్రాల్లో ఒకటిగా నిలవనుంది. దీంతో సినిమా నిడివిపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. కామెడీ ఎంటర్‌టైనర్‌కు ఇంత పెద్ద రన్‌టైమ్ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందనే చర్చ ప్రస్తుతం సినీ వర్గాల్లో కొనసాగుతోంది. ఇదిలా ఉంటే, గతంలో ఓ ఇంటర్వ్యూలో అక్షయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. మొదట సినిమా దాదాపు నాలుగు గంటల నిడివితో సిద్ధమైందని, తర్వాత దానిని గణనీయంగా తగ్గించామని ఆయన పేర్కొన్నారు. అయితే అప్పట్లో ఆయన 145 నిమిషాల రన్‌టైమ్ గురించి ప్రస్తావించగా, ఇప్పుడు సెన్సార్ సర్టిఫికేట్ ప్రకారం 165 నిమిషాల నిడివి నమోదవడంతో అసలు రన్‌టైమ్ ఎంత అన్న సందేహం అభిమానుల్లో నెలకొంది.



## ‘నా బాడీ నా ఇష్టం అంటే, చూసేవాడి కళ్లు వాడి ఇష్టం’..
### మహిళల వస్త్రధారణపై సింగర్ సునీత కీలక వ్యాఖ్యలు

ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ సునీత ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహిళల వస్త్రధారణ, సినిమా సామాజిక బాధ్యత, మరియు సమాజంలో స్వేచ్ఛ అనే అంశాలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చకు దారితీశాయి. సమాజంలో జరిగే విషయాలనే సినిమాలో చూపిస్తున్నామని మేకర్స్ చెప్పే సమాధానాన్ని సునీత తప్పుబట్టారు. కమర్షియల్ సినిమా అయినా, ఎలాంటి సినిమా అయినా సమాజం పట్ల కొంత బాధ్యత కలిగి ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే సమాజంలో సినిమాని తిడితే, సినిమాలో సమాజాన్ని తిడుతున్నారు, సమాజం అలా ఉంది కాబట్టే తాము ఇలా సినిమా తీశామని మేకర్స్ చెబుతున్నారని సునీత పేర్కొన్నారు.

ఇక ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్న మై బాడీ మై రైట్ అనే స్లోగన్‌పై సునీత ప్రాక్టికల్ కోణంలో మాట్లాడారు. అమ్మాయిలు నా బాడీ నా ఇష్టం అని తమకు నచ్చిన బట్టలు వేసుకున్నప్పుడు, అవతలి వ్యక్తి చూసే చూపును కూడా వాడి కళ్ళు వాడి ఇష్టం అనాల్సి వస్తుందని, ఇందులో ఎవరినీ తప్పు పట్టలేమని అన్నారు. ఎవరి ఇష్టం వారిదని ఆమె స్పష్టం చేశారు. అయితే బట్టల పరిధిని పెంచుకోవడాన్ని లేదా తగ్గించుకోవడాన్ని తన దృష్టిలో అసలైన స్వేచ్ఛ అనరని సునీత తెలిపారు. చుట్టూ ఉన్న పరిసరాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయో చూసుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. కేవలం బట్టలు లేదా సిగరెట్లు తాగడం ఈక్వాలిటీ కాదని, సమాజంలో లేదా ఒక ఇంట్లో ఒక మహిళ తన అభిప్రాయాన్ని చెప్తే, దానికి పురుషులు ఎంతవరకు విలువ ఇస్తున్నారు అనే దానిపై పోరాడాలని సునీత అభిప్రాయ పడ్డారు. పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై కూడా సునీత పరోక్షంగా ప్రస్తావిస్తూ ఎవరి ఒపీనియన్ వాళ్లది. ఎస్ చెప్పాలన్నా, నో చెప్పాలన్నా మన ఇష్టమే. కేవలం సినిమా ఇండస్ట్రీలోనే కాదు, నేను జనరల్ గా సొసైటీలో ఉన్న అమ్మాయిల గురించి కూడా మాట్లాడుతున్నాను. ఇక్కడ ఒక గీత గీయాలంటే, ఫుల్ స్టాప్ పెట్టాలంటే బలవంతం ఏమీ లేదు అని సునీత తెలిపారు.

## ఓటీటీలోకి వచ్చేసిన ‘అవతార్ 3’.. తెలుగులోనూ స్ట్రీమింగ్!

హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన విజువల్ వండర్ “అవతార్: ఫైర్ అండ్ యాష్” (అవతార్ 3) ఎట్టకేలకు ఓటీటీ లోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ వేదికగా ఈ విజువల్ వండర్ బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. ‘అవతార్’ ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో భాగంలో దర్శకుడు జేమ్స్ కామెరాన్ సరికొత్త ప్రపంచాన్ని చూపించారు. మొదటి భాగంలో అడవులు, రెండో భాగంలో సముద్ర గర్భాన్ని అన్వేషించిన ఆయన.. ఈ ‘ఫైర్ అండ్ యాష్’లో ‘యాష్ పీపుల్’ (బూడిద తెగ) అనే క్రూరమైన స్వభావం గల సరికొత్త నావి క్లాన్‌ను పరిచయం చేశారు.




## 9 ఏళ్ల ప్రేమకు పెళ్లితో ముగింపు
### ప్రియుడు ప్రవీణ్ నాయక్‌ను పెళ్లాడిన జబర్దస్త్ ఫైమా

ఫైమా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా ప్రేమలో ఉన్న తన ప్రియుడు ప్రవీణ్ నాయక్ను ఆమె వివాహం చేసుకుంది. జూన్ 23న కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ రిజిస్టర్ మ్యారేజ్ విషయాన్ని ఫైమా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

‘పటాస్’ కార్యక్రమంతో బుల్లితెరకు పరిచయమైన ఫైమా, తన ప్రత్యేక తెలంగాణ యాస, సహజమైన నటన, ఊరమాస్ కామెడీతో ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించింది. అనంతరం జబర్దస్త్ వేదికగా మరింత గుర్తింపు తెచ్చుకుని, బిగ్ బాస్ తెలుగులో పాల్గొని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. పెళ్లి అనంతరం ఫైమా చేసిన భావోద్వేగ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. “మమ్మల్ని అవమానించారు.. మమ్మల్ని విడదీయాలని ప్రయత్నించారు.. అయినా ప్రేమ మాత్రం మమ్మల్ని విడిచిపెట్టలేదు. ఎన్నో కష్టాలు, ఎన్నో సవాళు ఎదురైనా ప్రతిరోజూ ఒకరినొకరం ఎన్నుకున్నాం. ఈ రోజు మేము భార్యాభర్తలం” అంటూ ఆమె పేర్కొంది.



ఫైమా–ప్రవీణ్ నాయక్ ప్రేమ వ్యవహారం గురించి గత కొన్నేళ్లుగా బుల్లితెర వర్గాల్లో చర్చ నడుస్తూనే ఉంది. ముఖ్యంగా ‘జబర్దస్త్’లో వీరిద్దరూ కలిసి చేసిన స్కిట్లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వారి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ నిజ జీవితంలోనూ ప్రేమగా మారి, చివరకు పెళ్లి బంధంతో ఒక్కటైంది.

తొమ్మిదేళ్ల ప్రేమ ప్రయాణానికి పెళ్లితో ముగింపు పలికిన ఈ జంటకు అభిమానులు, సినీ–టెలివిజన్ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఓటీటీ నుంచి థియేటర్లలోకి.. ‘మిర్జాపూర్ ది మూవీ’ టీజర్ విడుదల!


అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ ‘మిర్జాపూర్’ ఇప్పుడు వెండితెరపై రచ్చ చేయడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు ‘మిర్జాపూర్: ది మూవీ’ పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు.

ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.



# ఆరోగ్య ధాత్రి





## కాఫీతో గుండెకు రక్ష

మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

## ఆరోగ్యమే మహాభాగ్యం..

### ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

**మానసిక శ్రమ ఎక్కువ..**

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

**సరిపడా నిద్ర పొందితేనే..**

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

**నిద్రలేమి సంకేతాలు ఇవే..**

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.



## వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

**1. శరీరానికి చలవ:**

మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

**2. శక్తినిచ్చే పవర్‌హౌస్:**

వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

**3. రోగనిరోధక శక్తి పెంపు:**

వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

**4. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**

మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

**5. చర్మ సౌందర్య:**

ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

**6. మునగాకుతో విటమిన్ సి:**

విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

**7. మిరియాలతో మునగాకు:**

మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

**మునగ ఆకును ఎలా తీసుకోవాలి?**

వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.

ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది



గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

## వెల్లుల్లితో ఎన్ని లాభాలో..
## విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠ సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.

**ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి**

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది! జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది.



కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బసం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

**ఔషధంలా తినాలి!**

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

**అమృతమే కానీ...**

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదిం చలేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

- డా. జి వి పూర్ణచందు, 9440172642

## పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

**మానసిక శ్రమ ఎక్కువ..**

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

**సరిపడా నిద్ర పొందితేనే..**

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

**నిద్రలేమి సంకేతాలు ఇవే..**

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.







# తుంగభద్రకు 33 కొత్త గేట్లు

# మూడు రాష్ట్రాల సీఎంల చారిత్రాత్మక కలయిక

## రూ.51 కోట్లతో 33 స్పిల్‌వే గేట్ల పునరుద్ధరణ

- చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్ చేతుల మీదుగా ప్రారంభం
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో జల సహకారానికి కొత్త అధ్యాయం

బళ్లారి, నేటిధాత్రి:

దక్షిణ భారత జలవనరుల చరిత్రలో మరో కీలక ఘట్టానికి తుంగభద్ర ప్రాజెక్టు వేదికైంది. కర్ణాటకలోని హోసపేట సమీప తుంగభద్ర డ్యాంలో రూ.51 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33 నూతన స్పిల్‌వే గేట్లను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. మూడు రాష్ట్రాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2024 ఆగస్టులో తుంగభద్రకు వచ్చిన భారీ వరదల కారణంగా 19వ గేటు కొట్టుకుపోవడంతో ప్రాజెక్టు భద్రతపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అనంతరం నిపుణుల కమిటీ సూచనల మేరకు ఆధునిక సాంకేతిక ప్రమాణాలతో 33 కొత్త స్పిల్‌వే గేట్లను ఏర్పాటు చేశారు. కేవలం ఆరు నెలల వ్యవధిలో ఈ భారీ పనులను పూర్తి చేయడం ప్రాజెక్టు చరిత్రలో విశేష ఘట్టంగా నిలిచింది.

గేట్ల ప్రారంభోత్సవం అనంతరం కొప్పల్ జిల్లా మునీరాబాద్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మూడు రాష్ట్రాల నాయకులు జలవనరుల సంరక్షణ, నదుల అనుసంధానం, సాగు–తాగునీటి సమస్యలు, అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారం వంటి అంశాలపై కీలక సందేశాలు ఇచ్చారు.

### "పంచాయితీలు కాదు... పరిష్కారాలు కావాలి" – సీఎం రేవంత్ రెడ్డి

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ కార్యక్రమం కేవలం ఒక నిర్మాణ ప్రాజెక్టు కాదని, మూడు రాష్ట్రాల రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

"తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలుస్తుంది. మూడు తరాలుగా కొనసాగుతున్న సమస్యలకు ఈ 33 గేట్లు పరిష్కార మార్గం చూపబోతున్నాయి. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు ప్రాంతాల రైతులకు ఇది కొత్త ఆశలు కల్పించే రోజు" అని అన్నారు.

రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన 15 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలే అందుతున్నాయని, మిగిలిన 10 టీఎంసీల నీరు తమ ప్రాంతాలకు చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

"నీటి సమస్యలను పరిష్కరించకపోవడం వల్లే నీరు సముద్రంలో కలుస్తోంది. పాలమూరు ప్రజలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మాకు పంచాయితీలు అవసరం లేదు.. పరిష్కారం కావాలి. తుంగభద్ర ఒడ్డున ప్రారంభమైన ఈ చర్చలు అంతర్రాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలి" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నాయకత్వంలో మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని, సాగు మరియు తాగునీటి సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### "ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు" – సీఎం చంద్రబాబు

దేశాభివృద్ధికి జలవనరులే మూలాధారం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నదుల అనుసంధానం తన కలల ప్రాజెక్టు అని చెబుతూ గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

"తుంగభద్ర తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. నీరు ఉంటేనే నాగరికత ఉంటుంది. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు. వాటిని పరిరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు భరోసా ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

70 ఏళ్ల చరిత్ర కలిగిన తుంగభద్ర ప్రాజెక్టు రాయలసీమతో పాటు మూడు రాష్ట్రాల్లో లక్షలాది మందికి జీవనాధారంగా నిలుస్తోందని చెప్పారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఈ ప్రాజెక్టు తాగు, సాగునీరు అందిస్తూ అభివృద్ధికి దోహదపడుతోందని గుర్తు చేశారు.

"కేవలం ఆరు నెలల్లో 33 గేట్లను పునరుద్ధరించడం గొప్ప విజయం. ఈ కార్యక్రమం సాధ్యమైనందుకు ఇంజినీర్లు, అధికారులు, కార్మికులు అందరికీ అభినందనలు. ప్రాజెక్టులు బాగుంటేనే భవిష్యత్ తరాలకు భద్రత ఉంటుంది" అని అన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇప్పుడు దేశానికి అవసరమైన తదుపరి పెద్ద లక్ష్యం నదుల అనుసంధానమేనని పేర్కొన్నారు. "గంగా, గోదావరి, కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత్ అభివృద్ధిలో అన్‌స్టాపబుల్‌గా మారుతుంది. గోదావరి–కావేరి అనుసంధానాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం చేపట్టాలి" అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

### "మూడు రాష్ట్రాల రైతుల కోసం చారిత్రాత్మక నిర్ణయం" – డీకే శివకుమార్

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, మూడు రాష్ట్రాల మధ్య సహకారానికి ప్రతీకగా నిలిచే చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.

"కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో తీసుకున్న నిర్ణయం మూడు రాష్ట్రాల రైతుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం. చంద్రబాబు, రేవంత్ రెడ్డి, నేను కలిసి రైతుల సంక్షేమం కోసం, జలవనరుల పరిరక్షణ కోసం సమన్వయంతో పనిచేస్తాం" అని అన్నారు.

మూడు రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన, సమన్వయం పెరిగితే నీటి సమస్యలకు సులభంగా పరిష్కారాలు లభిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని సంయుక్త నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.

### జల చరిత్రలో నిలిచిపోయే రోజు

తుంగభద్ర ప్రాజెక్టు గేట్ల ప్రారంభోత్సవం సందర్భంగా మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రి ఒకే వేదికపై సమావేశమై నీటి సమస్యలపై

- 2024 వరదల్లో దెబ్బతిన్న 19వ గేటు తర్వాత భారీ పునరుద్ధరణ
- ఒకే వేదికపై చంద్రబాబు – రేవంత్ – డీకే శివకుమార్
- కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో జల చర్చలు
- "పంచాయితీలు కాదు.. పరిష్కారాలు కావాలి" – రేవంత్
- "ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు" – చంద్రబాబు
- గంగా–గోదావరి–కావేరి నదుల అనుసంధానానికి పిలుపు
- అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారానికి కొత్త ఆశలు
- రాయలసీమ, పాలమూరు, బళ్లారి రైతులకు ప్రయోజనం
- తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ చరిత్రలో నిలిచే ఘట్టం.

చర్చించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గేట్ల ప్రారంభానికి ముందు మునీరాబాద్‌లో జరిగిన సమావేశంలో అంతర్రాష్ట్ర జల వివాదాలు, నీటి పంపిణీ, తుంగభద్ర పూడికతీత, భవిష్యత్ జల ప్రణాళికలపై విస్తృత చర్చలు జరిగాయి. తుంగభద్ర ఒడ్డున జరిగిన ఈ సమావేశం భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య జల సహకారానికి కొత్త దిశానిర్దేశం చేస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. రాయలసీమ, పాలమూరు, బళ్లారి ప్రాంతాల లక్షలాది మంది రైతుల ఆశలను నెరవేర్చే దిశగా ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలవనుందని రాజకీయ, జలవనరుల వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# గతాన్ని మరచిపోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

- ఇకముందు మిమ్మల్ని బాగా చూసుకుంటా
- వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అంటూ కార్యకర్తలకు కేటీఆర్ భరోసా



వికారాబాద్, నేటిధాత్రి:

వచ్చే ఐదేళ్లలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా నడిపించే బాధ్యత తనదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు. 2028లో మీ అందరి ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, ఆ తర్వాత పార్టీ బాధ్యతలను తాను చూసుకుంటానని అన్నారు.

"మీకు రావాల్సిన పదవులు, జరగాల్సిన లాభం, మీకు దక్కాల్సిన గౌరవం వచ్చేలా చూసే బాధ్యత నాది. గతాన్ని మరిచిపోండి. చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఉద్యమంలో పనిచేసిన కొందరు కార్యకర్తలకు తమకు జరగాల్సిన న్యాయం జరగలేదనే భావన ఉండొచ్చు. వారందరినీ నేను కోరుతున్నాను" అని కేటీఆర్ అన్నారు.

చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గతంలో జరిగిన చిన్నచిన్న పొరపాట్లు మళ్లీ జరగకుండా చూస్తామని మాటిచ్చారు. వాస్తవానికి ప్రభుత్వం మీద ఎక్కువ దృష్టి పెట్టామని, పార్టీ మీద అంతగా దృష్టి పెట్టలేదన్నారు. కొత్త రాష్ట్రం, కొత్త వ్యవస్థ కావడంతో తెలంగాణకు బలమైన పునాది వేయాలనే ఆలోచనతో పనిచేశామని చెప్పారు. "మన రాష్ట్రాన్ని ఎగతాళి చేసిన వారి ముందు తలవంచకుండా, తెలంగాణ పరిపాలన సామర్థ్యాన్ని నిరూపించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాం" అని పేర్కొన్నారు.

ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత చెమట చిందిస్తే, యుద్ధ సమయంలో అంత తక్కువ రక్తం కారుతుందని గుర్తు చేశారు. ఈ సమయంలో పార్టీని బలోపేతం చేసుకుంటే రేపు ఎన్నికలు వచ్చినప్పుడు ఇబ్బందులు ఉండవని అన్నారు.

ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ఐడీ కార్డు అందిస్తామని, భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కార్డు గౌరవప్రదమైన గుర్తింపుగా ఉంటుందని తెలిపారు.

"రాబోయే ఐదేళ్లలో ఉద్యమకారులు, కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకునే బాధ్యత తీసుకుంటాను. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటాను" అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వం లేకపోయినా, అధికారం లేకపోయినా ఇంత పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సమావేశానికి రావడం సాధారణ విషయం కాదన్నారు. "ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే దృశ్యం" అని వ్యాఖ్యానించారు. తమకు అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అవుతోందని గుర్తుచేస్తూ, ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ రంగానికి తానే బ్రాండ్ అంబాసిడర్ అన్నట్టుగా వ్యవహరించారని, ఇప్పుడు అదే రంగాన్ని దెబ్బతీశారని విమర్శించారు.

కేసీఆర్ హయాంలో షాబాద్, చందన్‌వెల్లి, సీతారాంపూర్ ప్రాంతాల్లో ఎకరం భూమి ధర రూ.30 లక్షలుగా ఉండేదని, పారిశ్రామిక పార్కులు, ప్రముఖ కంపెనీల రాకతో ఆ ధర రూ.3 కోట్లకు చేరుకుందని తెలిపారు. మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ వంటి అంతర్జాతీయ సంస్థల రాకతో ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత



రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు కోటి రూపాయలు పలికిన ఎకరం భూమి ఇప్పుడు రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు కూడా కొనేవారు లేరని, రాష్ట్రంలో దారుణమైన పరిస్థితి నెలకొందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు.



# ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

**ఖమ్మం, నేటిధాత్రి:**

ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. జూలై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ కలిపి రైతుభరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు.

ఈ సభకు "రైతు ఆశీర్వాద సభ"గా రైతులే నామకరణం చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్‌రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కష్టాల్లో ఉందని, నిధుల కొరత ఉందని, అయినా రైతాంగానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో అప్పులు చేసి మరీ రైతుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

భారతదేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంట మార్పిడి విధానంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పది లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఏడు రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు.

బ్లాక్ మార్కెట్‌లో యూరియాను నిల్వ ఉంచుతున్నారని, అధిక ధరలకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ భయపడవద్దని, అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని, అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు.

యూరియా కోసం తీసుకొచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని, ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం పాడి పంటలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అధికంగా పురుగుల మందులు వాడుతున్న కారణంగా ఇక్కడి పంటలను విదేశాలు తిరస్కరిస్తున్నాయని పేర్కొన్నారు.

# పేదలకు గూడు.. భద్రాద్రికి వైభవం

## భద్రాచలం ఆలయ అభివృద్ధికి రూ.351 కోట్లతో శ్రీకారం

- పేదల సొంతింటి కల సాకారం దిశగా తెలంగాణ ప్రభుత్వం
- క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లు
- జూన్ 28లోగా లొకేషన్ల ఖరారు.. జూలై తొలి వారంలో బ్రోచర్ విడుదల
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:

పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు వారి జీవనోపాధి, పిల్లల విద్య, కుటుంబ వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత సమీప ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన నివాస సదుపాయం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్యూర్ పరిధిలో పది అంతస్తుల భవనాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.

గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఆర్డీఓ--తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణం, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఏడాది క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, తొలి దశలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు.

క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో ఇప్పటికే ఎక్కువశాతం స్థలాలను గుర్తించామని, మిగిలిన లొకేషన్లను ఈ నెల 28లోగా ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన డిజైన్లు, ప్రణాళికలు కూడా అదే తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. అర్హతలు, విధివిధానాలు, దరఖాస్తు ప్రక్రియ వివరాలతో కూడిన ప్రత్యేక బ్రోచర్‌ను జూలై మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

అత్యంత విలువైన ప్రభుత్వ భూములపై ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని, అన్‌డివైడెడ్ షేర్ విధానంలో మహిళలకు వాటా కల్పించి వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు మరోసారి స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనాలో ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఇదే సమావేశంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు ఈ నెల 27న అధికారికంగా శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా, సంప్రదాయ శిల్పకళను ప్రతిబింబించేలా ఆలయ పునరుద్ధరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రాబోయే రెండు వందల సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారని తెలిపారు. ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.351 కోట్ల నిధులను మంజూరు చేసిందని వెల్లడించారు. వచ్చే శ్రీరామనవమి నాటికి ప్రధాన పనులు పూర్తి చేసే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పేదలకు గౌరవప్రదమైన గృహాలు, భక్తులకు మరింత మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999